సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 16 | మార్చి | 2025 | పేజీలు : 19






# సర్వం సిద్ధం



2 లో

నేడు స్టేషన్ ఘన్ పూర్ లో

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన

శివుని పల్లిలో 800 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

50 వేల మందితో భారీ బహిరంగ సభ

ఒక్క ఏడాదిలో నే 800 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు

ఇది స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం ప్రేమకు నిదర్శనం

సీఎం రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలకాలి

స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి




# సర్వం సిద్ధం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , మార్చి 15, మేజర్ న్యూస్ సూర్య: సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు సర్వం సిద్ధం చేశారు. నేడు(ఆదివారం) మధ్యాహ్నం 12 గంటలకు స్టేషన్ ఘన్ పూర్ కేంద్రం శివుని పల్లి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆధ్వర్యంలో 50 వేల మంది తో భారీ కృతజ్ఞత సభ నిర్వహిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి రాక సందర్భంగా శివుని పల్లి లోనే ప్రత్యేక హెలిప్యాడ్ ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12.25 గంటలకు బేగం పేట నుంచి సీఎం బయలుదేరి మధ్యాహ్నం ఒంటి గంటకు శివునిపల్లిలోని బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుంటారు. అక్కడే ప్రజల నుద్దేశించి సీఎం ప్రసంగించనున్నారు. శివునిపల్లి వద్ద ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్ర మాన్ని అధికారికంగా నిర్వహిస్తారు. డీఆర్డీఏ ఆధ్వర్యంలో పెంబర్తి హస్తకళలు, సిలికాన్ కాటన్ టెక్స్ టైల్స్ , ఫుడ్ ప్రొడకట్స్ స్టాళ్లు, మహిళా శిశు సంక్షేమ శాఖ , విజయ డెయిరీ , ఉద్యాన వన శాఖ స్టాళ్ల తో కలిపి మొత్తం ఆరు స్టాళ్ల ను ఏర్పాటు చేశారు. ఇందిరా మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక మహిళా సమాఖ్యలకు బస్సులు పంపిణీ కార్యక్రమం ఉన్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.

**ఏర్పాట్ల ను పరిశీలించిన, ఎంపి, ఎమ్మెల్యే కడియం, కలెక్టర్, సిపి...**


సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా శనివారం వరంగల్ ఎంపి డాక్టర్







కడియం కావ్య, టిఎన్ఎస్పీడిసిఎల్ సీఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ, వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, సీఎంఓ భద్రతా బృందాలు, అదనపు కలెక్టర్లు పింకేష్ కుమర్, రోహిత్ సింగ్, డిసిపి రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏర్పాట్లను పరిశీలించారు. ఒక్క ఏడాదిలో 800 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు తీసుక వచ్చే : కడియం శ్రీహరి ఒక్క ఏడాదిలోనే 800 కోట్ల అభివృద్ధి పనులకు మంజూరు తీసుక వచ్చానని స్టేషన్ ఘన్ పూర్



ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. ఇంత పెద్ద మొత్తంలో నిధులు రాష్ట్రంలో ఏ నియోజకవర్గానికి రాలేదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని చెప్పారు. 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా 50 వేల మందితో భారీ కృతజ్ఞత సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సభను నియోజకవర్గం ప్రజలు, మహిళలు, రైతులు , యువకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. శంకుస్థాపనలు చేయనున్న అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తి అయి అగ్రిమెంట్లు కూడా అయ్యాయ ని , శంకుస్థాపన చేసిన వెంటనే పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ప్రారంభం అయిన పనులను 18 నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800 కోట్ల పై చిలుకు నిధులు కేటాయించారని ఇంత పెద్ద మొత్తంలో ఏ నియోజకవర్గానికి నిధులు మంజురు కాలేదని ఇది స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం ప్రేమకు నిదర్శనమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే కాదనకుండా నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికి భారీ జన సమీకరణ తో కృతజ్ఞతలు తెలుపనున్నట్లు ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.



# అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రెడిటేషన్

**టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ**

**హనుమకొండలో రెండు జిల్లాల కార్యవర్గ సమావేశం**

హనుమకొండ, మార్చి 15, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్రంలో అర్హులైన జర్నలిస్టులకు ఖచ్చితంగా అక్రెడిటేషన్ కార్డులు దక్కేలా తమ సంఘం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే ఐజేయూ) రాష్ట్ర అధ్యక్షుడు విరాహత్ అలీ భరోసా ఇచ్చారు. శనివారం హనుమకొండ బాల సముద్రంలోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో హనుమకొండ, వరంగల్ జిల్లాల టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. హనుమకొండ జిల్లా అధ్యక్షులు గడ్డం రాజిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న విరాహత్ అలీ మాట్లాడుతూ, జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ల విషయములో కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు. అక్రెడిటేషన్ లను కొన్ని శక్తులు అంగట్లో సరుకుగా మార్చాయని, జర్నలిజం పరువు ప్రతిష్టను దిగజార్చుతున్న అలాంటి శక్తులకు ఈసారి తగిన బుద్ది చెబుతామన్నారు. గత ప్రభుత్వ హయాంలో వెలువడిన





అక్రెడిటేషన్ జీవో అప్రజాస్వామికంగా ఉందని కొందరు హై కోర్టును ఆశ్రయించి దానిని రద్దు చేస్తూ ఆర్డర్ తెచ్చారని, దీంతో మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సీనియర్ పాత్రికేయులతో కూడిన కమిటీ నాలుగైదు సార్లు సమావేశమై కొత్త నియమ నిబంధనలను రూపొందించిందని తెలిపారు. ఈ నేపథ్యంలోనే అక్రెడిటేషన్ జారీలో జాప్యం జరుగుతున్నట్లు విరాహత్ అలీ స్పష్టం చేశారు. అలాగే జర్నలిస్టులకు ఆరోగ్య పథకాన్ని పునరుద్దరించాలని, ఇండ్ల స్థలాలు ఇవ్వాలనే డిమాండుతో టీయూడబ్ల్యూజే పోరాడుతున్న దని చెప్పారు. ఇటీవలే ఆర్థిక శాఖ, ఆరోగ్య శాఖ మంత్రులను కలిసి విన్నవించడం జరిగిందని, ప్రభుత్వ ఉద్యోగులతో సంబంధం లేకుండా ప్రత్యేకంగా జేహెచ్ఎస్ ప్రారంభించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించారని అన్నారు. ఇప్పటికే ప్రెస్ అకాడమీ ద్వారా మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు లక్ష రూపాయలతో పాటు జర్నలిస్టు భార్యకు ఐదేళ్ల పాటు నెలకు రూ. 3వేల పెన్షన్ అందించడం జరుగుతున్న దని, జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణ కోసం టీయూడబ్ల్యూజే కృషి చేస్తూనే,



బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా జర్నలిస్టుల సంక్షేమం కోసం పోరాడే సంఘం టీయూడబ్ల్యూజే మాత్రమేనని, ఏ ప్రభుత్వానికి భజన చేయలేదు కనుకనే డెబ్బై ఏండ్లు గా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్రంలోఎదురులేని సంఘంగా జర్నలిస్టుల గుండెల్లో నిలిచిందన్నారు. జర్నలిస్టుల అక్రిడిటేషన్ లపై ఇతరులు చేస్తున్న గ్లోబెల్ ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంనారాయణ మాట్లాడుతూ జిల్లాల్లో నిర్మాణ పరంగా టీయూడబ్ల్యూజే ను పటిష్ఠం చేయాలని సూచించారు. హైదరాబాద్ తరువాత వరంగల్, హనుమకొండ జిల్లా కేంద్రాలు కీలకమైనవని, నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతూ సంఘం ప్రతిష్టను పెంచాలని సూచించారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఏదైనా జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రిడిటేషన్ లు అర్హులైన వారందరికీ అందేలా పోరాడాలన్నారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మధు, వరంగల్ జిల్లా అద్యక్షులు ఎం.రాంచందర్, హనుమకొండ, వరంగల్ జిల్లా కార్యదర్శులు తోట సుధాకర్, మట్టా దుర్గా ప్రసాద్, కోశాధికారి బి. పురుషోత్తం, సీనియర్ నాయకులు దాసరి క్రిష్ణా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకనాల సంతోష్, పి.వేణు మాధవ్, గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అద్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, జాతీయ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, రెండు జిల్లాల ఆఫీసు బేరర్లు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# 10 పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

## భూపాలపల్లి జిల్లాకు మంచి పేరు తేవాలి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 15 మేజర్ న్యూస్:10 పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని భూపాలపల్లి జిల్లాకు మంచి పేరు తేవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు .శనివారం భూపాలపల్లి మండలం, గుర్రంపేట జడ్పి హెచ్ ఎస్ పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రేరణ కరపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 10వ తరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు జిల్లా కలెక్టర్ సంతకం చేసిన ప్రేరణ కరపత్రాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షలంటే బయప డొద్దని, బాగా వ్రాయాలని మనో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భం గా విద్యార్థులను సబ్జెక్టులపై ప్రశ్నలు వేసి వారి మేధోశక్తిని పరిశీలించారు. త్వరలో జరుగనున్న 10 వ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించి మన జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని సూచించారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాలని ఉపాధ్యా యులకు సూచించారు. విద్యార్థులు పరీక్షలంటే బయ పడొద్దని వత్తిడిని జయించాలని అపుడే విజయం వరిస్తుందని ఆయన పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఆరోగ్య పరిరక్షణ చాలా ముఖ్యమని తగు జాగ్రత్తలు



పాటించాలని కలెక్టర్ సూచించారు. విద్య మాత్రమే మనిషిని ఉన్నతస్థాయికి చేర్చగలదని, అందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ. రాజేందర్, ఎంఈఓ లక్ష్మణ్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## కోట గుళ్ళు దేవాలయంలో భూపాలపల్లి సిఐ నరేష్ కుమార్ గౌడ్ పూజలు



గణపురం మార్చి 15 మేజర్ న్యూస్ సూర్య : కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శనివారం భూపాలపల్లి సిఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి గణపతి, నందీశ్వరుడు, శ్రీ భవాని సహిత గణపేశ్వరునికి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సీఐ నరేష్ కుమార్ గౌడ్ ను ఘనంగా సన్మానించి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు.

## అంగన్వాడీ కేంద్రాల సేవలను మాతా శిశువులు సద్వినియోగం చేసుకోవాలి

### ఐసీడీఎస్ సూపర్వైజర్ రమాదేవి




కొత్తపల్లిగోరి(రేగొండ),మార్చి 15,మేజర్ న్యూస్(సూర్య) : అంగన్వాడి కేంద్రాల సేవలను మాతా శిశువులు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ జగ్గయ్యపేట సెక్టార్ సూపర్వైజర్ రమాదేవి అన్నారు. శనివారం గొరికొత్తపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ రుద్రారపు ప్రియాంక ఆధ్వర్యంలో పోషణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య అందించడంతో పాటు గర్భిణీ బాలింతలకు,మూడు సంవత్సరాలలోపు చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా అందించే సేవలను సద్వినియోగం చేసుకునే మాతా శిశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, గ్రామంలోని ప్రతి లబ్ధిదారులు అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయా స్వప్న, గ్రామస్తులు రజిత,శిరీష, వర్షిత, శ్రావ్య, స్వప్న కిశోర బాలికలు ప్రియాంక,బేబీ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# అంకిత భావంతో పని చేస్తే గుర్తింపు

## జిల్లా ఎస్పీ శబరిష్

## పదవి విరమణ పొందిన

## హోంగార్డ్ సాంబయ్యను సన్మానించిన ఎస్పీ

ములుగు, సూర్యప్రతినిధి మార్చి 15 (మేజర్ న్యూస్): విధులలో అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు తప్పకుండా వస్తుందని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అన్నారు. పోలీస్ శాఖలో 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని శనివారం పదవీ విరమణ చేసిన హోంగార్డ్ సాంబయ్యను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శాలువా కప్పి పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. శబరిష్.పి మాట్లాడుతూ హోంగార్డు సాంబయ్య పోలీస్ డిపార్ట్మెంట్లో సుదీర్ఘంగా 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసుకుని ఉద్యోగ నిర్వహణలో అంకిత భావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని తెలియజేశారు. పోలీస్ విభాగంలో సుదీర్ఘ కాలంగా విధులు నిర్వహించి పదవీవిరమణ చేసిన సిబ్బంది సేవను మరువమని, పదవీవిరమణ చేసిన మీరు పోలీస్ కుటుంబంలో ఎలాంటి సమస్య వచ్చిన తనను సంప్రదించ వచ్చని అన్నారు. పోలీసు రిటైర్ మెంట్ కేవలం తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని కొనియాడారు. విధి నిర్వహణలో




పగలనక, రాత్రనక, పండగల సమయంలో భార్యా,పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహించినారు. పదవి విరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ స్వామి, పదవి విరమణ పొందిన సాంబయ్య కుటుంబ సభ్యులు, తోటి సిబ్బంది పాల్గొన్నారు.

# సూర్య కథనానికి స్పందించిన అటవీ అధికారులు

## అటవీ అధికారుల ఆదేశాల మేరకు

## వృక్షాలుగా మారిన మొక్కలను మార్పిడి

## సెంట్రల్ నర్సరీలో మొక్కలను

## వేరే చోటుకు మార్చిన అటవీ సిబ్బంది

## సూర్య కథనానికి స్పందన




సూర్య
13 Mar 2025 - Page 6
గాలికి వదిలేసిన నర్సరీలు...
వృక్షాలుగా మారిన మొక్కలు

ఇనుగుర్తి, మార్చి 15, మేజర్ న్యూ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని లాలు తండా, కోమటిపల్లి సెంట్రల్ నర్సరీలలో మొక్కలను నాటి, వాటి నిర్వహణను పూర్తిగా మర్చిపోవడంతో అవి కాస్త వృక్షాలుగా మారాయి దీంతో లక్షల ప్రభుత్వ ధనం వృధా కావడంతో గాలికి వదిలేసిన నర్సరీలు వృక్షాలుగా మారిన మొక్కలు అనే శీర్షికతో ఈనెల 13వ తేదీన సూర్య పత్రికలో ప్రచురితమైన వార్తకు అటవీ అధికారులు స్పందించి మండలంలోని లాలు తండా సెంట్రల్ నర్సరీలో ప్లాస్టిక్ సంచుల్లోనే వృక్షాలుగా మారిన మొక్కలను శనివారం అటవీ అధికారులు సిబ్బందితో మొక్కలను ఒక చోట నుండి మరొక చోటుకు మార్పిడి చేశారు. సూర్య కథనానికి స్పందన లభించినందుకు పలువురు సూర్య పత్రిక విలేకరిని అభినందించారు.

# విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాల పెంపుపై ప్రత్యేక దృష్టి

**అభ్యసన సామర్థ్యాల పెంపుకు కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విద్యా బోధనతో ఉపయోగం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**గుర్రంపేటలో లాంచనంగా కార్యక్రమం ప్రారంభం**





భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 15 మేజర్ న్యూస్: ప్రాథమిక పాఠశాలల విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాల పెంపుకు కృత్రిమ మేధ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ విద్యా బోధన ఎంతగానో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శనివారం భూపాలపల్లి మండలం గుర్రంపేట ఎంపీపీఎస్ పాఠశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విద్యాబోధన కార్యక్రమాన్ని జిల్లాలో లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో విద్యా బోధన కార్యక్రమం నిర్వహణపై ఈ నెల 11న రాష్ట్రస్థాయిలో ఒక రోజు క్వాలిటీ కోఆర్డినేటర్స్, జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్ లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు మెరుగైన సామర్థ్యాలు చదవడం, రాయడం, లెక్కించడం ప్రక్రియలలో మెరుగుపరచడానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఎఫ్.ఎల్.ఎన్ కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించడంలో భాగంగా కృత్రిమ మేధతో విద్యా బోధన ప్రత్యేక సాఫ్ట్ వేర్ తో విద్యార్థులను ఆకట్టుకునే విధంగా ఈ కార్యక్రమం రూపొందించబడినట్లు తెలిపారు. 3, 4 5వ తరగతులు అభ్యసిస్తున్న విద్యార్థులకు భాష, గణితంపై కృత్రిమ మేధ ఏఐ ద్వారా పాఠాలు బోధిస్తారని సూచించారు. ఈ తరహా బోధన ద్వారా విద్యార్థి స్థాయిని పరీక్షించి వారి స్థాయికి అనుగుణంగా సులభతరం నుండి కఠినతరం వరకు విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. ఈ విద్యా బోధన విద్యార్థుల్లో విషయం పట్ల అవగాహన ఆసక్తిని పెంపొందిస్తుందని అన్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ఈ బోధన ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఏఐతో మదింపు చేయడంతో పాటు వారి పురోగతిని పరిశీలించి నివేదిక రూపొందిస్తారని ఆయన స్పష్టం చేశారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా వేగాన్ని, కచ్చితత్వాన్ని, సృజనాత్మకతను పెంపొందించవచ్చని సూచించారు. సృజనాత్మకంగా ఆలోచించేవారికి ఈ



ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం చాలా ఉపయోగకరమని ఆయన తెలిపారు. అభ్యసనలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి అలాంటి విద్యార్థులు ఆసక్తితో స్వతహాగా నేర్చుకునే విధంగా ఈ బోధన జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థి సమస్యను గుర్తించి సామర్థ్యాల పెంపునకు ఎలా సాధన చేయాలో ఏఐ కార్యక్రమం తోడ్పడుతుందని, జిల్లాలో భూపాలపల్లి మండలంలోని గుర్రంపేట ప్రాథమిక పాఠశాల, కాటారం మండలంలోని చింతకాని ప్రాథమిక పాఠశాలలో శనివారం ఏఐతో విద్యాబోధన కార్యక్రమాన్ని ప్రారంభించుకున్నామని ఇది చాలా సంతోషమని ఈ సందర్భంగా విద్యార్థులకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రాథమిక స్థాయిలో ఏఐ బోధన కార్యక్రమ కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించి విద్యార్థుల సామర్థ్యాల సాధనకు, విద్యార్థి స్థాయిని గుర్తించి అనుగుణమైన బోధనను చేపట్టడానికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగపడుతుందని, దీంతో పాటు విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి ఈ బోధన క్షేత్రస్థాయిలో సత్ఫలితాలు సాధించాలని అన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్ కాటారం మండలంలోని చింతకాని ప్రాథమిక పాఠశాలలో కృత్రిమ మేదతో బోధన కార్యక్రమాన్ని ప్రారంభించి ఏఐ తో బోధన విద్యార్థులు పూర్తి అవగాహనను పెంపొందించుకునే అభ్యసన ఫలితాలు, వెనుకబడిన విద్యార్థులలో వారి అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి, అర్థవంతంగా విషయ బోధన చేపట్టడానికి ఏఐ విద్యాబోధనలో ఎంతగానో సహకరిస్తుందని వివరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రాజేందర్, ఏఐ క్వాలిటీ కో ఆర్డినేటర్ కాగిత లక్ష్మణ్, తహసీల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



## సిపి సన్ ప్రీత్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్, మార్చి 15, మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల వరంగల్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సన్ ప్రీత్ సింగ్ ను శనివారం వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.



## గ్రామపంచాయతీ సిబ్బంది బకాయి వేతనాలను అందించాలి

**స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన జి పి సిబ్బంది**

తొర్రూర్ మార్చి 15 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న సిబ్బందికి మూడు నెలల బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టి యు సి ఐ అనుబంధం 106) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవిఅన్నారు. యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తొర్రూర్ తహశీ ల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల మొదటి తారీఖున గ్రామ పంచాయతీ ఉద్యోగులకు వేతనాలు అందిస్తానని ఇచ్చిన హామీ విస్మరించారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెల మొదటి వారంలో ఇస్తున్నట్టుగా గ్రామపంచాయతీ ఉద్యోగులకు ఎందుకు ఇవ్వటం లేదని ఆయన ప్రశ్నించారు జీపీ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా ఎందుకు గుర్తించడం లేదని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని 2016లో దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు రాష్ట్ర ప్రభుత్వం ఉల్లంఘిస్తుందని కోర్టు ధిక్కరణ చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ తీరుపై ప్రజలు ఆలోచించాలని అన్నారు. ప్రతి కార్మికుడికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ పెరిగిన జనాభా అనుగుణంగా సిబ్బంది సంఖ్య పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియా బీకుమాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పై సమస్యలపై స్పందించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అన్నారు.ఈ నెల 18న జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందుకు ధర్నా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు గుండాల సోమ నరసయ్య, సహాయ కార్యదర్శి పైడిపాల ప్రమోద్, మండల నాయకులు యాకయ్య,గుంశావళి, యాకయ్య సురేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే




**తిడుగు, సాగరం గ్రామాల ప్రజల ఇబ్బందులను గుర్తించి బస్సు సర్వీస్ ఏర్పాటు**

**గ్రామానికి త్వరలోనే బీటి రోడ్డు మంజూరు**

**నేడు జరిగే ముఖ్యమంత్రి సభను జయప్రదం చేయాలి**

జఫర్ గడ్, మార్చి 15 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తిడుగు గ్రామ ప్రజల కోరిక మేరకు శనివారం తిడుగు గ్రామంలో వరంగల్ బస్టాండ్ నుండి గర్నేపల్లి, తిడుగు, సాగరం మీదుగా జఫర్ గడ్ వరకు ఏర్పాటు చేసిన నూతన ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ఆర్టీసీ డీఎం ధరమ్ సింగ్ కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రారంభించారు. ఎన్నో రోజులుగా తిడుగు, సాగరం గ్రామాల ప్రజల కోరిక మేరకు ఆర్టీసీ బస్సు సర్వీస్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిడుగు, సాగరం గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సు సర్వీస్ అందుబాటులో లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని గుర్తించి ప్రత్యేకంగా ఆర్టీసీ డీఎం గారికి బస్సు సర్వీస్ ప్రాముఖ్యతను వివరించి బస్సు సర్వీస్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఒక్క రోజు కూడా బస్సు సర్వీస్ ఆగకూడదని ఆర్టీసీ డీఎం గారికి సూచించారు. తుడుగు గ్రామంలో ఇప్పటికే 35లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి మంజూరు ఇచ్చానని, అలాగే 5లక్షలతో ఓపెన్ జిమ్ మంజూరు చేసినట్లు వెల్లడించారు. త్వరలోనే గ్రామానికి బీటి రోడ్డు, మహిళా కమ్యూనిటీ హాల్ మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. తిడుగు గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత నాదని వెల్లడించారు. నేడు జరిగే బహిరంగ సభను అధిక సంఖ్యలో తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు, నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్న బోయిన బిక్షపతి బజ్జూరి కృష్ణమూర్తి, బజ్జూరి మణికాంత్, గోపు సోమయ్య, మాజీ సర్పంచ్ స్వప్న భాస్కర్, మాజీ ఎంపిటిసి రజిత యాకయ్య, శివాలయ కమిటీ చైర్మన్ సుధాకర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






## ఈవీఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, మార్చి 15, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డ్ లోని జిల్లా వేర్ హౌజ్ గోదాములలో భద్రపర్చిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల ( ఈవీఎంల)ను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి శనివారం అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనిఖీలలో భాగంగా ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డు లోని ఈవీఎం గోదాములను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ గోదాంలకు సంబంధించిన రికార్డులు, కట్టుదిట్టమైన భద్రత చర్యలు, సీసీ కెమెరాల నిరంతర పర్యవేక్షణ గురించిన వివరాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇక్బాల్, ఎన్నికల నాయబ్ తహసీల్దార్ రంజిత్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు టిడిపి నుండి శ్యామ్ సుందర్, ఏ ఐ ఎం ఐ ఎం నుండి ఫైజోద్దీన్, బిజెపి నుండి హరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ స్నైపర్ డాగ్‌తో పోలీసుల తనిఖీలు



**డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే ధ్యేయం**

**యువత మత్తుకు బానిస కావద్దు**

**చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**పస్రా ఎస్ఐ అచ్చ కమలాకర్**

గోవిందరావుపేట, మార్చి 15 (మేజర్ న్యూస్ సూర్య): ములుగు జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని, చట్ట వ్యతిరేక చార్యులకు పాల్పడితే చర్యలు తప్పవని పసర ఎస్సై అచ్చ కమలాకర్ తెలిపారు. జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాల మేరకు పస్రా రవీందర్ సూచనల మేరకు శనివారం గోవిందరావుపేటలో స్థానిక ఎస్సై కమలాకర్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది, ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ తో బస్టాండు, చౌరస్తా, కిరాణం షాప్, పరిసర ప్రాంతాలలో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై కమలాకర్ మాట్లాడుతూ ప్రత్యేక శిక్షణ పొందిన స్నైపర్ డాగ్ హత్యలు దోపిడీల చిక్కుముడులను విప్పడానికి, గంజాయి డ్రగ్స్ ను, పేలుడు పదార్థాలను పసిగట్టి పట్టించడం జరుగుతుందన్నారు. పోలీసుల అవసరాలకు తగ్గట్టు వీటిని ఉపయోగించడం జరుగుతుందన్నారు. నిత్యం ప్రతిరోజు మండలంలో విస్తృతంగా తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు.

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ఎస్పీ ముఖ్య ఉద్దేశమని, డ్రగ్స్ ను నిర్మూలించడం లక్ష్యంగా పోలీసుల ముఖ్య లక్ష్యం అన్నారు. గ్రామీణ ప్రాంత యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని యువతకు సూచించారు. గంజాయి లాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్న వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని కమలాకర్ తెలిపినారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి, మార్చి 15(మేజర్ న్యూస్ సూర్య):మండలం లోని సన్నూరు, శివరామపురం గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు రాజు-సంధ్యల వివాహ వేడుక శనివారం తొర్రూరు రెడ్డి గార్డెన్ లో జరిగిన వివాహ వేడుకలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,నియోజకవర్గ ఇంచార్జి హను మాండ్ల ఝాన్సీరాజేందర్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ సందర్భంగా నూతన వధూవరులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హ్యామ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి మంద శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి బిల్లా సుధీర్ రెడ్డి పరామర్శ

రాయపర్తి,మార్చి 15(మేజర్ న్యూస్ సూర్య):మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అయిత వెంకన్న గుండె పోటు తో మరణించగా శనివారం ఆయన పార్థివ దేహానికి మాజీ టిపిసిసి కార్యదర్శి బిల్లా సుదీర్ రెడ్డి పూల మాలలు వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. వెంకన్న కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు ఆకుల సురేందర్ రావు,గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చ రమేష్,గారే బిక్షపతి,మల్యాల నరసింహమూర్తి,ఎండి గౌస్,అయిత కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.





## జిల్లా కేంద్రంలో ఘనంగా

## కాన్షిరాం 91 వ జయంతి వేడుకలు



భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 15 మేజర్ న్యూస్:జిల్లా కేంద్రంలో ఘనంగా కాన్షిరాం 91 వ జయంతి వేడుకలు శనివారం ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ ఆదేశాలతో భూపాలపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ధర్మ సమాజ్ పార్టీ 2 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అంబేద్కర్ సెంటర్ లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్య క్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శులు కండే రవి,మంద రమేష్,జిల్లా నాయకులు బొజ్జపల్లి మహర్షి, ఎం జె ఎస్ కన్వీనర్ బోయిని జగన్ మహారాజ్, జిల్లా కన్వీనర్ దూడపాక శ్రీకృష్ణ , కాటారం మండల అధ్యక్షులు కోర్లాళ్ల శ్యామ్, గణపురం మండల కన్వీనర్ కుర్రి స్వామి,మొగుళ్ళపల్లి మండల అధ్యక్షులుదూడపాక రాజు మాహాముత్తారం మండల అధ్యక్షులు నరసింహ,భూపాలపల్లి మండల నాయకులు బండారి దశరథం,వివిధ మండలాల నాయకులు బండారి కుమార్,పంగ మహేష్ లుపాల్గొన్నారు.

## పంట పొలాలకు సాగునీరు అందించాలి

### ఎండి పోతున్న పంట పొలాలకు

### నీళ్ళు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి




తొర్రూరు మార్చి 15 మేజర్ న్యూస్ (సూర్య) : మండలం లోని మడిపల్లి గ్రామాన ఆకేరు వాగు బ్రిడ్జి పైన ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు యశోద యాకూబ్ అధ్యక్షతన ధర్నా చేయడం జరిగింది. మడిపల్లి, సోమారంకుంట,రామన్నగూడెం,గ్రామ పంచాయతీ పరిధిలోని గ్రామాల రైతుల పంట పొలాలకు నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయి రైతులు ధర్నా, చేపట్టారు. శనివారం ఈసందర్భంగా రైతులను ఉద్దేశించి సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కమిటీ కార్యదర్శి కా,,ఆలకుంట్ల సాయన్న మాట్లాడుతూ వరి పంట ఎండిపోయిన రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు.రైతులకు సకాలంలో సాగునీరు అందించకపోవడంతో రైతులు ఆందోళనకు దిగవలసిన అవసరం ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. లేనియెడల సంఘం ఆధ్వర్యంలో రైతులను కూడా గట్టి ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాశం యాకయ్య,నలమాస సంపత్,చీరబోయిన వెంకట నారాయణ,కాసమల్ల వెంకటయ్య,బొంతు దేవరాజ్,దేవరాజ్ సురేష్,బానోత్ వెంకన్న,చీకటి సంపత్,సూర ఎలెందర్,మల్లెల సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాల జాతర నిర్వహణలో

# ప్రభుత్వం విఫలం



**కాంగ్రేస్ పార్టీ నాయకులను నెత్తిన పెట్టుకు మోస్తున్న పోలీసులు**

**లాఠీ చార్జి చేసిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలి**

**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**పోలీసుల ఏకపక్ష వైఖరిని ఖండించిన పెద్ది**

నర్సంపేట, మార్చి 15, మేజర్ న్యూస్ (సూర్య): వేలాది మంది భక్తులు ఎదురు చూస్తుంటే కాంగ్రేస్ ప్రభ బండ్లకు వత్తాసు పలుకుతూ తాత్సారం చేస్తుంటే ప్రశ్నించిన బీఆర్ఎస్ పై లాఠీచార్చ్ చేయడాన్ని తీవ్ర ఆక్షేపణీయం అని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు . వారు నిర్ణయించిన ప్రకారమే 11 గం.ల వరకు బీఆర్ఎస్ ప్రభ బండ్లను పంపిస్తమని మాట తప్పారని తెలిపారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఓపికగా ఎదురుగా చూసినా లాఠీచార్జ్ చేయటం హేయమైన చర్య అని ఆరోపించారు. ఈ రోజు చర్యలకు ప్రతిచర్యలుంటయ్ క్షమాపణ చెప్పకుంటే పరిహాసనం తప్పదు అని అన్నారు.గత కొన్ని నెలలుగా పోలీస్ అధికారుల చర్యలు , దాష్టికాలు, దాడులపై పోలీస్ కమీషనర్ కు నేను స్వయంగా లేఖ ద్వారా, బాధితుల ఫిర్యాదుల ద్వారా విజ్ఞప్తి చేసిన ఫలితం శూన్యం అని అన్నారు. పోలీసులు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే బీఆర్ఎస్ ఒప్పుకున్నా ఆలస్యమైనా ఓపికతో వ్యవహరించిన బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేయటం పోలీసుల ఏకపక్ష వైకరికి నిదర్శనం అన్నారు. భక్తులపై లాఠీలతో పోలీసులు దాడిచేయడం, ఎ కె 47 తో సహ ఇతర ఆయుదాలను లోడ్ చేసి బెదిరించడం, భయభ్రాతులకు గురిచేయడం ,అడవిలో నక్సలైట్లను కుంబింగ్ నిర్వహించినట్టు భక్తులపై ఆయుదాలను ఎక్కుపెడుతూ ప్రభుత్వం ఆజ్ఞతో పోలీసులు చర్యలు చేయడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అని అన్నారు.10 ఏండ్లలో ఎన్నడూ లేని నిర్బంధాలను చూస్తున్నాం లా,ఆర్డర్ పూర్తి విఫలమైంది.ప్రజలకు కాంగ్రేస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే,పోలీస్ ఉన్నతాధికారులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభ బండ్లు,జాతర వేడుకలకు అఖిలపక్షం మీటింగ్ పెట్టి అనుమతి ఇచ్చారని పేర్కొన్నారు. తిరిగి బీఆర్ఎస్ పై వాళ్ళే లాటీ చార్జ్ చేసారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించాలి..లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని పెద్ది సుదర్శన్ రెడ్డి హెచ్చరించారు

---

# విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివితే

# ఉజ్వాల భవిష్యత్తు ఉంటుంది

### రిటైర్డ్ టీచర్, యోగా గురువు రాఘవులు

రేగొండ,మార్చి 15,మేజర్ న్యూస్(సూర్య) : విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని రిటైర్డ్ టీచర్,యోగా గురువు రాఘవులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల పరీక్షల దృష్ట్యా పాఠశాల ప్రధానోపాధ్యాయిని కృష్ణకుమారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథిగా పాఠశాల దాత,రిటైర్డ్ టీచర్,యోగా గురువు రాఘవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.విద్యార్థులు తమ జీవితం పట్ల కలలు కనాలని,ఆ కలలను సాకారం చేసుకునే దిశగా శ్రమించాలని, అప్పుడే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు.పదవ తరగతి పరీక్షలను ఎలాంటి భయం లేకుండా బాగా రాయాలని, అత్యుత్తమ ఫలితాలు సాధించబోయే విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి,సర్టిఫికెట్ ఫైల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయిని కృష్ణకుమారి మాట్లాడుతూ.. రిటైర్డ్ టీచర్,యోగా గురువు రాఘవులు ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు,సర్టిఫికెట్లు,జ్ఞాపికలను అందజేస్తున్నారని వారికి పాఠశాల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో దేవేందర్, సంధ్యారాణి, శ్యాంసుందర్ రెడ్డి, రాధాకృష్ణ, సాంబశివుడు, రంజాన్, సాంబయ్య, సునీత, విజిత, శారద, జ్యోతి, గీత, కోటి, హరిత భాను, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



# జనసంద్రంగా కొమ్మాల జాతర



- ప్రభ బండ్లు తరలించే విషయంలో గిర్నిబావి వద్ద పోలీసుల లాఠీఛార్జ్
- బీఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీఛార్జ్ ?
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ నాయకులు ధర్నా
- వరంగల్ నర్సంపేట రోడ్డుపై భారీగా ట్రాఫిక్ జామ్
- దర్శనం కోసం బారులు తీరిన భక్తులు
- ఆలయం వద్ద కిక్కిరిసిన క్యూలైన్లు
- హోరెత్తిన ప్రభ బండ్ల జోరు







గీసుగొండ(గిర్నిబావి)మార్చి15 మేజర్ న్యూస్ (సూర్య): జిల్లాలోనే ప్రసిద్ధమైన కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర రెండో రోజు జనసంద్రంగా మారింది. ఉదయం నుంచే భక్తులు తరలిరావడంతో కొమ్మాల ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి.ఆలయం వద్ద ప్రత్యేక, శీఘ్ర దర్శనాల కోసం క్యూలైన్లలో భక్తులు కిక్కిరిసిపోయారు.సాధారణ దర్శనానికి గంటల కొద్దీ సమయం పట్టింది.సుమారు లక్షకు పైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు ఈవో అద్దంకి నాగేశ్వర్ రావు తెలిపారు.జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి ఎడ్లబండ్లపై వచ్చిన భక్తులు.. రోడ్ల పక్కనే విడిది చేశారు. వరంగల్ నుంచి కొమ్మాల వరకు ఎండ్లబండ్ల రాకపోకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కొమ్మాల జాతరకు డీజేలు తీసుకురావొద్దని పోలీసు అధికారులు ఆంక్షలు విధించారు.ఏసీపీ,డీసీపీ లు అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమావేశాలు ఏర్పాటు చేసి హెచ్చరికలు జారీ చేసినా ఫలితం లేకుండా పోయింది. గీసుగొండ,నర్సంపేట,దుగ్గొండి, నల్లబెల్లి, చెన్నారావుపేట, సంగెం మండలాల నుంచి కాంగ్రెస్,బీఆర్ఎస్,బీజేపీ,సీపీఎం, ఎంసీపీఐ(యూ) పార్టీలకు చెందిన రాజకీయ ప్రభలు పెద్ద సంఖ్యలో తరలివచ్చాయి.డీజే శబ్దాలతో నర్సంపేట-కొమ్మాల రోడ్డు మార్మోగింది.కాగా గిర్నిబావి నుండి బీఆర్ఎస్ కార్యకర్తలు,కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకొస్తున్న ప్రభ బండి వద్ద తరలించే క్రమంలో ఘర్షణ చోటు చేసుకోవడంతో పోలీసులు లాఠీచార్జ్ చేశారు.లాఠీచార్జ్ లో బీఆర్ఎస్ కార్యకర్తలకు గాయాలయ్యాయి.మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని కార్యకర్తలతో కలిసి ఆందోళన చేపట్టారు.భారీ ప్రభబండ్ల ముందు పార్టీల కార్యకర్తలు నృత్యాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. వరంగల్-నర్సంపేట రోడ్డుపై మచ్చాపూర్ నుంచి గిర్నిబావి వరకు భక్తుల వాహనాలు,ప్రభలతో రద్దీగా మారింది.కాగా వరంగల్- నర్సంపేట ప్రధాన రహదారిలో ఆలయ ఆర్చి గేటు వద్ద ప్రభలకు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా మామునూరు ఏసీపీ తిరుపతి,సీఐ ఏ.మహేందర్ పర్యవేక్షించారు. భక్తుల ఆగ్రహం జాతరలో పలువురు వ్యాపారులు కొబ్బరికాయలు,ఇతర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు.మద్యాన్ని అధిక రేట్లకు విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని చెబుతున్నారు.వాహనాల పార్కింగ్ వద్ద సైతం అధిక రెట్లు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.



## విద్యార్థులు ఆత్మ న్యూనత భావాన్ని విడనాడాలి

పర్వతగిరి (మార్చి 15 )సూర్యా న్యూస్ : జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం పర్వతగిరి మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు అధ్యక్షతన స్ఫూర్తి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తాసిల్దార్ వెంకటస్వామి గ విచ్చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని కావున ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు ఆత్మ న్యూనతా భావం తో ఉండరాదని విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలు, జీవన నైపుణ్యాలపై అవగాహన ముఖ్యమని తెలిపారు.. పరిశీలకులుగా రిటైర్డ్ గణిత మాస్టారు రమేష్ మాట్లాడుతూ స్ఫూర్తి కార్యక్రమం ద్వారా పది అంశాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థి దశ నుంచే బాల బాలికలు జీవన నైపుణ్యాలను కలిగి ఉండాలని తద్వారా క్రమశిక్షణతో కలిగిన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని అందుకు తగినట్లుగా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మారావుపేటలో ఘనంగా గోటి కోటి తలంబ్రాల శోభాయాత్ర



గణపురం రూరల్ మార్చి 15 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని ధర్మ రావుపేట గ్రామంలో శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో గోటి తలంబ్రాల శోభయాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. పుర వీధులలో భక్తుల కోలాటాలు భక్తి గీతాల ఆలాపనల మధ్య శోభాయాత్ర కొనసాగింది 41 రోజులుగా గోటి తలంబ్రాల కార్యక్రమం ఒక మహా దీక్ష, యజ్ఞంలా పూర్తి చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో వందలాదిమంది స్వచ్ఛందంగా పాల్గొని కోలాట ఆటపాటలతో పిల్లలు పెద్దలు అందరూ ఐకమత్యంగా గోటి తలంబ్రాల శోభాయాత్ర జరిగిందని నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన దాతలు జయశంకర్ జిల్లా మిల్లు అసోసియేషన్ మాజీ అధ్యక్షులు కోరె రవి ములుగు జిల్లా రైస్ మిల్లర్ ఆరే సమ్మయ్య అక్కపెల్లి రామకృష్ణ మంతుర్తి భద్రయ్య దూడ సతీష్ చేయూతనిచ్చారని వారికి రుణపడి ఉంటామని శ్రీ ఉమామహేశ్వర సేవా సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.

## కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు



పర్వతగిరి (మార్చి 15) సూర్యా న్యూస్: పర్వతగిర మండలంలో అంబేద్కర్ సెంటర్ లో శనివారం రోజు నాలుగవ రోజు రిలే నిరాహార దీక్ష నిరసన కార్యక్రమం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు కొనసాగిస్తున్నారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్ల యాకయ్య గారి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మాసాని గోపాల్ పాల్గొని మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను చట్టబద్ధత చేయాలని అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో నీ పార్టీకి నీ పదవికి కేసీఆర్ కు పట్టిన గతి పడుతుందని హెచ్చరించినారు. మరియు నోటిఫికేషన్ వెలువరించిన వాటికి మరియు ప్రకటించే వాటికి ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణను అమలుపరుస్తూ మాదిగలకు మాదిగ ఉప కులాలకు న్యాయం చేస్తానని గొప్పలు చెప్పావు కదా మీరన్న మాటలను నిలబెట్టుకోమని అడుగుచున్నాము .నిలబెట్టుకోలేని పరిస్థితి ఉన్నట్లయితే నీవు ముఖ్యమంత్రిగా కొనసాగే అర్హత లేదని డిమాండ్ చేస్తున్నాం. వర్గీకరణలో మాదిగలకు అన్యాయం చేస్తూ రాజకీయంగా కూడా మమ్ములను అనుగదొక్కే ప్రయత్నం చేస్తున్నా వని దానికి నిదర్శనమే మొన్న ప్రకటించిన ఎమ్మెల్సీ నీ బట్టి అర్థమవుతుంది కాబట్టి ఇప్పటికైనా మాదిగల తోటి పైకి వచ్చిన నీవు మాదిగ జాతి యావత్తులను గుర్తుంచుకోవాలని మీయొక్క మాట నిలబెట్టుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా ధర్మయ్య మాదిగ పసుల హరికుమార్ మాదిగ బొట్ల కిష్టయ్య మాజీ సర్పంచ్ పర్వతగిరి చింతపట్ల వెంకటేశ్వరరావు విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు మరియు చిన్న పిల్లి శ్రావణి పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడమే నా ధ్యేయం

**ఏడాదిలోనే 800కోట్ల అభివృద్ధి పనులు మంజూరు**

**నేడు మధ్యాహ్నం 12గంటలకు సభా స్థలికి సీఎం**

**50వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహణ**

**సీఎం కు ప్రజలు ఘనంగా స్వాగతం పలకాలి**

**మాజీ ఉపముఖ్యమంత్రి,ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

స్టేషన్ ఘనపూర్, మార్చి 15,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చెయడానికి వస్తున్న నేపథ్యంలో ఏర్పాటు చేస్తున్న భారీ బహిరంగ సభ ఏర్పాట్లను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య , జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా , వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ లతో కలిసి ఏర్పాట్లను శనివారం ఎమ్మెల్యే పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి మధ్యాహ్నం 12 గంటలకు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రం శివునిపల్లి లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా 800కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్న సందర్భంగా 50వేల మందితో భారీ కృతజ్ఞత సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సభను నియోజకవర్గ ప్రజలు, మహిళలు, రైతులు, యువకులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. శంకుస్థాపనలు చేయనున్న అభివృద్ధి పనులకు టెండర్లు పూర్తయి అగ్రిమెంట్లు కూడా అయ్యాయని, శంకుస్థాపన చేసిన వెంటనే పనులు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ప్రారంభం అయిన పనులను 18నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి వచ్చే విదంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం ఒక్క ఏడాదిలోనే నియోజకవర్గ అభివృద్ధికి 800కోట్ల పైచిలుకు నిధులు కేటాయించారని, ఇంత పెద్ద మొత్తంలో ఏ నియోజకవర్గానికి నిధులు మంజూరు కాలేదని ఇది స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం ప్రేమకు నిదర్శనమని తెలిపారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధికి అడిగిన వెంటనే కాదనకుండా నిధులు కేటాయిస్తున్న ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికి భారీ జన సమీకరణతో కృతజ్ఞతలు తెలపనున్నట్లు వెల్లడించారు. కావున ప్రతీ ఒక్కరూ ముఖ్యమంత్రి సభలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్,పింకేశ్ కుమార్, డీసీపీ రాజనహేంద్ర నాయక్, విద్యుత్ శాఖ ఎస్ ఈ వేణుమాధవ్,డీపీవో నాగపూరి స్వరూప, ఆర్డీవో డిఎస్ వెంకన్న,ఏసీపీ భీమ్ శర్మ, తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీవో నర్సింగరావు,వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా

# సులభతర విద్యా బోధన

పైలెట్ ప్రాజెక్టు కింద జిల్లాలోని 11 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభం

10 వ తరగతి లో పదికి పది జిపిఏ సాధిస్తే దావత్ ఇస్తా

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

చెన్నారావుపేట మండల ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా బోధనను ప్రారంభించిన కలెక్టర్








చెన్నరావుపేట, మార్చి 15, మేజర్ న్యూస్ సూర్య: ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తెలిపారు. శనివారం వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జెల్లీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావాలు, కూడికలు, తీసివేతలు, గుణకారాలు బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు వరంగల్ జిల్లా వ్యాప్తంగా 11 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించు కున్నామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిపై ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు వచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు వరంగల్ జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.

### 10వ తరగతిలో పది కి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తా: కలెక్టర్

పదవ తరగతి ప్రీ ఫైనల్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో పదికి పది జీపీఏ సాధిస్తే దావత్ ఇస్తానని తెలిపారు. మధ్యాహ్న భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. మెనూ ప్రకారం రుచికరమైన నాణ్యమైన భోజనం అందించాలన్నారు. స్టోర్ రూమ్ లో సరుకులను బియ్యాన్ని పరిశీలించి సక్రమంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి అంగన్వాడి కేంద్రంలో ఎంతమంది పిల్లలు ఉన్నారని తెలుసుకొని మధ్యాహ్నం అందించిన భోజనాన్ని, అందిస్తున్న ఆరోగ్య పాల ప్యాకేట్ గడువు తేదీలను పరిశీలించి తాజావి ఎప్పటికప్పుడు అందించాలన్నారు. అంగన్వాడి కేంద్ర భవనానికి పెయింటింగ్ వేయకపోవడం, నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ భవనంలోని కిటికీలకు వెంటిలేషన్ ఏర్పాటు చేయాలని, నిర్వహణ సక్రమంగా చేస్తూ మూడు రోజుల్లో నివేదిక సమర్పించాలని అంగన్వాడి సూపర్వైజర్ ను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జ్ఞానేశ్వర్, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సృజన్ తేజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు. అంగన్వాడి సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు కాం(గెస్ నేతల పరామర్శ



పర్వతగిరి (మార్చి 15) సూర్యా న్యూస్ : పర్వతగిరి మండల కేంద్రంలో ధోనికేన ఐలమ్మ అనారోగ్యంతో మృత్తిచెందగ పార్ధివధేహానికి నివాళు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగడ సానుభూతి వ్యక్తపరిచి మనోధ్యైర్యాని పర్వతగిరి కాంగ్రెస్ నాయకులు కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉప అధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, ప్యాక్స్ డైరెక్టర్ జుల్లపెల్లి గంగాధర్ రావు,దేవస్థాన డెరెక్టర్లు దారం పూర్ణచందర్, బొట్ల వీరస్వామి,ముఖ్య నాయకులు పిన్నింటి సునీల్ రావు,రంగు జనార్దన్,వంగ సాయికృష్ణ, కొమ్ము రమేష్ , చిరుకొండ వెంకన్న , పాపారావు, మంగ్యా నాయక్, బొట్ల వెంకన్న ,మధుగాని శ్రీకాంత్ మరియు తధితరులు పాల్గొన్నారు

## 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా యూత్ అధ్యక్షులు తోటకూర శ్రీకాంత్ గౌడ్



ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 15 (మేజర్ న్యూస్): 42 శాతం బిసి రిజర్వేషన్ బిల్లును 9వ షెడ్యూల్లో చేర్చాలని బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. శనివారం శ్రీకాంత్ గౌడ్ విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ బీసీబిల్లుకు కేంద్ర ప్రభుత్వ మద్దతు కోరుతూ ఈనెల 19వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీలో అఖిల పక్ష ఎంపీల మద్దతు సమీకరించడానికి చలో పార్లమెంట్ ను ఈనెల 19వ తేదీన నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా సమగ్ర కులగాలను చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయా లని పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఓబిసి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు

### బిజెపి మండల అధ్యక్షుడు ఊర నవీన్ రావు



గణపురం రూరల్ మార్చి 15 మేజర్ న్యూస్ సూర్య: రూపాయి కడితే 46 పైసలు మాత్రమే కేంద్రం తిరిగి ఇస్తుందని గతంలో చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ రోజూ అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ఏ విధంగా నిధులు ఇస్తుందో అందరికీ అర్ధమయ్యేలా చెప్పడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గణపురం మండల బిజెపి అధ్యక్షుడు ఊర నవీన్ రావ్ శనివారం కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నిధుల కేటాయింపు పై అసెంబ్లీలో మాట్లాడడం హర్షించదగ్గ విషయమని నవీన్ రావు అన్నారు. ప్రపంచ బ్యాంకు నుండి హెల్త్ ఇన్స్టిట్యూట్ కోసం సహకరించిందని ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఆన్ ది రికార్డు చెప్పి తెలంగాణా రాష్ట్ర అభివృద్ధి కి కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం కృశి చేస్తుందని చెప్పారని అన్నారు.

# ఎండ తీవ్రతల పట్ల అప్రమత్తంగా ఉండాలి



## గర్భిణీ స్త్రీల రక్తహీనత పట్ల అవగాహన కల్పించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి గోపాల్ రావు



ములుగు, సూర్యప్రతినిధి, మార్చ్ 15 (మేజర్ న్యూస్): ఎండ తీవ్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలోని సమావేశం మందిరంలో శనివారం మాతా శిశు సంరక్షణ బృంద సిబ్బంది, ఆర్బిఎస్కె ప్రోగ్రాం సిబ్బంది సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, స్కూల్ పిల్లలకు వడదెబ్బ నుండి రక్షణ పొందుటకు ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని, వడదెబ్బకు గురి కాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల అవగాహన కల్పించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్, ఆరోగ్య కార్యకర్త మరియు ఆశా కార్యకర్తల సమన్వయంతో శిశు సంరక్షణ సిబ్బంది, నిర్దిష్టమైన ప్రణాళికలను తయారు చేసుకుని ప్రణాళికల యుతంగా, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు నిరంతర పరీక్షలు నిర్వహించాలని సూచించారు. గర్భిణీ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపాలని, గర్భిణీ స్త్రీలలో రక్తహీనతను గుర్తించి వారికి పోషకాహార పట్ల అవగాహన కల్పించాలని, సాధారణ కాన్పు ఉపయోగాలు మరియు సిజేరియన్ కాన్పు వల్ల జరిగే నష్టాలను గర్భిణీ స్త్రీలకు వివరించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలోనే ప్రసూతులను చేయించుకోవాలనే విషయాలపై గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని, తల్లిపాల ప్రాముఖ్యతను వివరించాలని, సమయానుకులంగా పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించాలని బాలింతలకు తెలియజేయాలని, డిఎం ఎన్ హెచ్ ఓ గోపాల్ రావు తెలిపారు. ఆర్బిఎస్కె కార్యక్రమంలోని భాగంగా జిల్లాలోని అన్ని హాస్టలను, పాఠశాలలను అంగన్వాడి సెంటర్లలోని స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించాలని, పాఠశాల, హాస్టల్ విద్యార్థులకు వడదెబ్బ వల్ల కలిగే నష్టాలను తెలియజెప్పి తీసుకోవలసిన జాగ్రత్తల పట్ల స్కూలు విద్యార్థులకు అవగాహన కల్పించాలని, వారికి ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీకాంత్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ రణధీర్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు, ఆర్బిఎస్కె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ నరహరి, ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం డాక్టర్స్ సిబ్బంది, మాతా శిశు సంరక్షణ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అసెంబ్లీ సభాపతి గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ నిరసనలకు పిలుపు

### మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని డిసిసి జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ డిమాండ్



ములుగు, సూర్య ప్రతినిధి మార్చి 15 (మేజర్ న్యూస్): తెలంగాణ సభాపతి గడ్డం ప్రసాద్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా సభాపతి పై మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వాక్యలను ఖండించిన డిసిసి జిల్లా అధ్యక్షులు పైడాగుల అశోక్ శనివారం ఖండిస్తూనే మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈనెల 16న ఆదివారం ఉదయం 9 గంటలకు కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని, ములుగు జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ హాజరయి విజయవంతం చేయాలని అశోక్ పిలుపునిచ్చారు.



## రామప్పను సందర్శించిన జపాన్ దేశస్తులు

వెంకటాపూర్(రామప్ప) మార్చి 15 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని పాలంపేట గ్రామంలో గల సుప్రసిద్ధ ప్రపంచ ప్రాక్యాతిగాంచిన రామప్ప దేవాలయాన్ని శనివారం జపాన్ దేశపు ఎంబసీ అధికారి రైతా సైటో, జపాన్ యూ ట్యూబర్స్ మయో, ఇండి కర్రీ లు సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ విశిష్టత ను టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వివరించారు అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటుషికారి చేసి ఆనందించారు.

# వినియోగదారులు అవగాహనతో మెలగాలి



### జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 15 మేజర్ న్యూస్: వినియోగదారులు అవగాహనతో మెలగాలని హక్కులతో పాటు భాధ్యతలు కూడా ఉంటాయని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్, డిఆర్డీఓ నరేష్ లు అన్నారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన ఉత్పత్తులు, సరైన ధర, భద్రతా ప్రమాణాలు కలిగిన వస్తువులు పొందడం వినియోగదారుల హక్కని, వస్తువుల పట్ల అవగాహన కలిగి విక్రయాల్లో మోసాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యతని వివరించారు.వినియోగదారుల హక్కులను పరిరక్షిం చేందుకు అనేక చట్టాలున్నప్పటికీ, ప్రజలు తమ హక్కులపై అప్రమత్తంగా ఉండాలని వారు వివరించారు. అనంతరం వినియోగదారుల హక్కులు, నాణ్యమైన వస్తువులు, వస్తు తూకములో అక్రమాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే స్థిరమైన జీవనశైలికి ఒక సరైన పరివర్తన అంశం పై క్లుప్తంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వీరునాయక్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ రవి రాథోడ్, లీగల్ మెట్రాలజీ టెక్నికల్ అసిస్టెంట్ డి రాజగోపాల్, డీఈఓ కార్యాలయ ప్లానింగ్ కోఆర్డినేటర్ మల్లయ్య, డీలర్స్ అసోసియేషన్ నుండి రాధాకృష్ణ, భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా కాన్షీరామ్ జయంతి వేడుకలు

స్టేషన్ ఘనపూర్, మార్చి15,మేజర్ న్యూస్(సూర్య): కాన్షీరామ్ జయంతి సందర్భంగా శనివారం బీఎస్పీ స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడు నారబోయిన రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి మాన్యవర్ కాన్షిరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ బహుజన సమాజ్ పార్టీ నియోజవర్గ అధ్యక్షుడు జలగం ప్రవీణ్ మాట్లాడుతూ బహుజనులంత ఏకమైతేనె రాజ్యాధికారం వస్తుందన్నారు. మాన్యువర్ కాన్షీరాం దేశానికి గుండెకాయలాంటి ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో రాజ్యాధికార రుచిని చూపించి 600 కులాలను కలిపి రాజ్యాధికారాన్ని సాధించారని పేర్కొన్నారు. ఆయన కలలుగన్న రాజ్యం కావాలంటే కులాలుగా విడిపోతున్న బహుజనులు ఏకమై రాజ్యాధికారం సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన నాయకులు అక్కనపల్లి వెంకటేశ్వర్లు, చాడ ఏలియా, గుర్రం నవీన్, గుండె నాగరాజు, చెరుపల్లి అశోక్ చక్రవర్తి , బాస్కుల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించాలి

### స్టేషన్ ఘనపూర్ సభలో ముఖ్యమంత్రి ప్రకటించాలి

### ముఖ్యమంత్రి మోసాన్ని నిరసిస్తూ అర్ధనగ్న ప్రదర్శన

### అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని నెరవేర్చాలి

### 7 వరోజుకు చేరుకున్న ఎమ్మార్పీస్ దీక్షలు



స్టేషన్ ఘనపూర్, మార్చి15,మేజర్ న్యూస్(సూర్య):ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ అప్పటివరకు విడుదల చేస్తున్న ఉద్యోగ పరీక్ష ఫలితాలను వాయిదా వేయాలని అలాగే ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని సంపూర్ణంగా తీసుకురావాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు గుర్రం నవీన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలు శనివారం ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఏడో రోజు దీక్షల సందర్భంగా ప్రభుత్వ మోసాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి కార్యకర్తలు అర్ధ నగ్నంగా నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ దీక్షలను ఉద్దేశించి ఎమ్మెస్పీ మండల అధ్యక్షులు గాదె శ్రీధర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుర్రం నవీన్ మాదిగలు మాట్లాడుతూ నిండు శాసనసభ సాక్షిగా మాదిగలకు న్యాయం చేస్తామని ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపడతామని చెప్పిన మాటను తప్పడం అంటే నమ్మకద్రోహమేనని అన్నారు.మాదిగలను అన్యాయానికి గురిచేసి తమ బతుకుల్ని అగాదంలోకి నెట్టి నేడు మాదిగలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గంలో అభివృద్ధి చేశామని ఏ విధంగా సీఎం సభలో ప్రసంగిస్తారని అన్నారు.ఉద్యోగ ప్రకటనల్లో ఇచ్చిన మాటను తప్పి మాదిగ మెజార్టీ ఎస్సీ కులాలకు చేసిన అన్యాయాన్ని, భవిష్యత్ తరాల బతుకుమీద దెబ్బ కొడుతూ ఉద్యోగాల్లో చేసిన ద్రోహం గురించి మాట్లాడతారా అని ప్రశ్నించారు.వర్గీకరణ లేకుండానే ఉద్యోగాల నియామకాలు చేపడుతున్న తరుణంలో మాదిగ మాదిగఉప కులాలకు జరిగిన ద్రోహం గురించి ఉపకులంబిడ్డగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పందిస్తాడా లేదా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని అందుకు ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లోనే సంపూర్ణమైన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి స్పందించాలని స్టేషన్ ఘనపూర్ లో ఏర్పాటు చేసే సభలోనే సంపూర్ణమైన ఎస్సీ వర్గీకరణ చట్టం మీద పలు ఉద్యోగాలకు వర్గీకరణ చట్టాన్ని వర్తించేలా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షుడు నలమెల నాగరాజు మాదిగ, మంద శ్రీనివాస్ మాదిగ మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు మేడ యాకస్వామి మాదిగ, రామచందర్ మాదిగా

## బాధిత కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత



రాయపర్తి,మార్చి15(మేజర్ న్యూస్ సూర్య):మండలంలోని దుబ్బ తండ కు చెందిన తార్య రాయపర్తి మండల కేంద్రానికి చెందిన ఐత వెంకన్న కాట్రపల్లి గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎండీ చాందు పాషా కుమారుడు ఎండీ నజీర్ ఇటీవల అనారోగ్యం తో మరణించగా శనివారం బాధిత కుటుంబాలకు బిఆర్ఆర్ జిల్లా నాయకులు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఫౌండేషన్ ప్రతినిధి లేతకుల రంగా రెడ్డి పరామర్శించి ఒక్కొక్కరికి 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్,ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, గజ వెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వార్,చెన్నబోయిన యాకయ్య, ఎండీ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివి

# ఉన్నత శిఖరాలు అధిరోహించాలి


### వీడ్కోలు సమావేశం లో తాసిల్దార్ దండు శ్రీనివాస్

భూపాలపల్లి రూరల్ (మహా ముత్తారం) మార్చి 15 మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మహా ముత్తారం మండల రెవెన్యూ అధికారి దండు శ్రీనివాస్ అన్నారు స్థానిక ములుగు పల్లె ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు ఈ వీడ్కోలు సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాశం సంజీవరెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల రెవెన్యూ అధికారి దండు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్యానికి అనుగుణంగా సరైన ప్రణాళిక అమలుపరిచి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి కలలు కనీ వాటినీ నిజం చేసుకోవాలని కన్నవారి కలలు సాకారం చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులుకు ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి 10 జిపిఏ సాధించి జిల్లాకే మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి మాట్లాడుతూ సరైన ప్రణాళికతో చదివినట్లయితే విద్యార్థులు జీవితంలో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు చదువే ఆయుధమని ప్రతి ఒక్కరూ పట్టుదలతో చదివి పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు అందజేశారు పదో తరగతి విద్యార్థులు మాట్లాడుతూ చిన్ననాటి నుండి ములుగు పల్లె పాఠశాలలో చదువుకున్నామని పాఠశాలను వదిలి వెళ్లాలంటే బాధగా ఉందని అయినా తప్పక అనుకున్న రంగంలో విజయం సాధిస్తామని గ్రామానికి మంచి పేరు తెస్తామని తెలిపారు. తమకు విద్యా బోధన చేసిన గురువులను సన్మానించారు ఈ సందర్భంగా విద్యార్థుల పలువురు ప్రసంగాలు డాన్సులు ఏకపాత్రాభినయంతో పాఠశాలను హోరెత్తించారు తొమ్మిది విద్యార్థులు తమకు పదవ తరగతి విద్యార్థులకు వున్న గత స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలోమాజీ ఎం పి టి సి రాధ రాజయ్య ఉపాధ్యాయులు దాసరి రాజేంద్ర ప్రసాద్ అనిల్ నాయక్ సకరం నాయక్ కామిడి సతీష్ రెడ్డి ,సుంకు చంద్రకళ పెనుకుల యాదగిరి గౌంది సుధాకర్ రెడ్డి పీ ఈ టీ పి వెంకటెష్ ఆర్టు టీచర్ వేంకటేశ్వర్లు సంపంగి సదయ్య సి ఆర్ పి బాబు రెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.



# గురువుల స్ఫూర్తితో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఎదిగిన పూర్వ విద్యార్థులు

### ఎస్ ఎస్ సి 2001-2002 పూర్వ విద్యార్థు లు గురువులకు ఘనంగా సన్మానం



జఫర్ గడ్, మార్చి 15 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోఎస్ ఎస్ సి 2001-2002 చదివిన పూర్వ విద్యార్థులు సముద్రాల సోమనసయ్య, శిరం శెట్టి శ్రీధర్, సోన్నాయిల రాజ్ కుమార్, గురువుల స్ఫూర్తితో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు పొందడం జరిగింది. పేద కుటుంబ, వ్యవసాయ కుటుంబ ంలో జన్మించిన విద్యార్థులు, ఉన్నంత చదువులు ప్రభుత్వ పాఠశాలలో, కళాశాలలో చదువుకుంటూ ఉన్నంత విద్యలను పిహెచ్డి వరకు చదవడం జరిగింది. ఇటీవల కాలంలో నిర్వహించిన, డీఎస్సీ, గురుకుల పాఠశాలలో నిర్వహించిన పోటీ పరీక్షలలో ఉపాధ్యాయులుగా ఉద్యోగాలు సాధించడం జరిగింది. ఈ ముగ్గురు విద్యార్థులు జాఫర గడ్ గ్రామానికి చెందిన సముద్రాల సోమ నరసయ్య, హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలో ని కడిపికొండ మైనార్టీ గురుకుల పాఠశాలలో పీటీగా ఉద్యోగం చేయడం జరుగుతుంది. జఫర్ గడ్ గ్రామానికి చెందిన శిరంశెట్టి శ్రీధర్ డీఎస్సీ లో పీటీగా ఉద్యోగం పొంది. మండలంలో తమ్మడపల్లి జి గ్రామంలో పీటీగా ఉద్యోగం చేయడం జరుగుతుంది. మండలంలో ని తమ్మడపల్లి జి గ్రామానికి చెందిన సోన్నాయేలా రాజ్ కుమార్ జనగామ జిల్లా కొడకండ్ల మండలం పెద్దబ్బాయి తండాల ఉద్యోగం చేస్తున్నాడు. కార్పొరేట్ పాఠశాలలో కాదు, ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉద్యోగాలు సాధించవచ్చు అని పూర్వ విద్యార్థులు నిరూపించారు.



**గురువులను సన్మానించిన శిష్యులు**

జఫర్ గడ్ మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో తమకు పాఠశాలలో విద్యాబుద్దులు నేర్పిన గురువులను శాలువలు,మెమొంటోలతో సత్కరించారు.జఫర్ గడ్ మండల కేంద్రానికి చెందిన శిరంశెట్టి శ్రీధర్ , సముద్రాల సోమనర్సయ్య, తమ్మడపల్లి -జి గ్రామానికీ చెందిన సౌన్నాయిల రాజ్ కుమార్ జఫర్ గడ్ ఉన్నత పాఠశాలలో 10వ.తరగతి వరకు విద్యనభ్యసించడం జరిగింది. తదనంతరం వీరు ఉన్నత విద్యాభ్యాసం సైతం పూర్తి చేసుకున్నారు.2024 డీయస్సీలో ఈ ఇద్దరు ఉపాధ్యాయులుగా ఎంపికై జనగాం జిల్లాలో వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. గురుకుల పాఠశా ల ఉపాధ్యాయుడు ఎంపికై గురుకుల పాఠశాల పనిచేస్తున్నాడు.తమ విద్యాభ్యాసానికి పటిష్టమైన పునాది వేసిన పాఠశాల స్థాయి గురువులను కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.బలమైన విద్యాపునాదులు ప్రాథమిక, హైస్కూల్ స్థాయిలో పడుతాయని,విద్యార్థులు క్రమశిక్షణను కలిగి ఇష్టపడి చదివిన వారే జీవితంలో రాణించగలుగుతారని అప్పటి గురువులు,పర్వీజ్,ఇంద్రారెడ్డి , మధుసూదన్ రెడ్డి,చంద్రకిషోర్ ,ఎస్.వి.రమణాచారి,దేవయ్య ,సిరాజుద్దీన్, .వెంకటాచారి సార్( వెంకన్న ) గురువులను కలిసి శాలువాలతో, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు

## ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభించే విధంగా

# అధికారులు చర్యలు చేపట్టాలి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

హనుమకొండ, మార్చి 15, మేజర్ న్యూస్ సూర్య: పరకాల నియోజకవర్గ యువత, మహిళలు స్వయం ఉపాధి, ఉద్యోగ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా అధికారులు తోడ్పడాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పరకాల నియోజకవర్గ పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్, ట్రైనింగ్ సెంటర్, పాల డెయిరీల ఏర్పాటు, పరకాల నియోజకవర్గ నిరుద్యోగ యువతీయువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే జాబ్ మేళా నిర్వహణ పై హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావిణ్య, డాక్టర్ సత్య శారద, వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మహిళలకు ఇస్తున్న కుట్టు శిక్షణ కార్యక్రమం, ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను ఎమ్మెల్యేకు వివరించారు. టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీ కి సంబంధించిన వివరాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్య దేవి ఎమ్మెల్యేకు టెక్స్టైల్ పార్క్, పాల డెయిరీల ఏర్పాటు, జాబ్ మేళా తదితర అంశాలపై కలెక్టర్లు, అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. సమావేశంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు, యువత సంక్షేమం కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాలలో ఎన్నారైల భాగస్వామ్యమయ్యేలా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. మహిళలు, యువత ఉపాధి సాధించేలా అధికారులు శిక్షణ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సబ్సిడీ పథకాలు అందేలా సమన్వయంతో చర్యలు చేపడతామన్నారు. రైతులతో ఏర్పాటు చేసిన సొసైటీలు పాడి రంగంలో రాణించే విధంగా పాల డెయిరీల ఏర్పాటు చేయడానికి ముందస్తుగా స్ఫూర్తిగా నిలుస్తున్న ముల్కనూర్ సొసైటీ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాల రూపకల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. ఒక్కో బ్యాచ్ కు రెండు రోజుల పాటు ఇచ్చే శిక్షణలో సొసైటీ నిర్వహణ కు సంబంధించిన వివిధ అంశాల పై రైతు సొసైటీ సభ్యులకు అవగాహన కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. డెయిరీల ఏర్పాటు కు అనువైన స్థలాలను వెంటనే గుర్తించాలని, అందుకు సంబంధించిన ప్రక్రియ ను పూర్తి చేయాలన్నారు. పాడీలో కొత్త రైతులను ప్రోత్సహించే విధంగా గుర్తించాలన్నారు. ఆ బాధ్యత ను ఏపీఎంలకు అప్పగించాలన్నారు. రైతులకు వివిధ రకాల ప్రోత్సాహకాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్నాయని, వాటిని రైతులకు అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే నెల నాలుగవ తేదీన దామెర మండలానికి రాష్ట్ర ఇటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు హాజరవుతున్నారని పేర్కొన్నారు. నియోజ కవర్గంలో చిన్న తరహా పరిశ్రమల స్థాపన ఉన్న అవకాశాలను అధికారులు పరిశీలించాలని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు లభించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటి వరకూ దాదాపుగా 3వేల 500మంది ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం నమోదై ఉన్నారని, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఏప్రిల్ 4వ తేదీన జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, ఇందుకు 50 వరకు వివిధ సంస్థలు, కంపెనీలు వస్తున్నాయని తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకునేలా అధికారులు తోడ్పాటు అందించాలన్నారు. సమావేశంలో హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.





# యువత మత్తుపదార్థాలకు బానిసలు కావొద్దు

### మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి ములుగు డిఎస్పీ రవీందర్

వెంకటాపూర్(రామప్ప) మార్చి 15 మేజర్ న్యూస్ సూర్య : ప్రస్తుత సమాజంలో యువత సన్మార్గంలో నడుచుకోవాలని మత్తు పదార్థాలకు బానిస కావద్దని ములుగు డిఎస్పి రవీందర్ పిలుపునిచ్చారు. మండలం లోని పాత నేరస్తులతో పాటు అనుమానిత వ్యక్తులకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ములుగు డిఎస్పి రవీందర్ హాజరై వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా డిఎస్పి రవీందర్ మాట్లాడుతూ.యువత పెడదారిన వెళ్లొద్దని అన్నారు. ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. సమాజానికి హాని చేసే మాదక ద్రవ్యాల నిర్మూలనకు మండలంలోని ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. గంజాయి రహిత మండలంగా వెంకటాపూర్ ను తయారు చేసుకోవాలని అన్నారు. గంజాయి నిర్మూలన కోసం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయుల సహకారంతో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలి పారు. మండలం లోని అన్ని గ్రామా ల్లో మత్తు పదార్థాల నిర్మూలనకు (యాంటీ డ్రగ్స్ వారియర్స్)పేరుతో కమిటీలు సైతం ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రజలకు హాని కలిగించే గంజాయి తో పాటు మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాల రవాణా గురించి తెలిసిన వెంటనే పోలీసు లకు సమాచారం ఇవ్వాలని కోరారు. మండలంలోని పాత నేరస్థులపై గానీ, అనుమానిత వ్యక్తులపై గాని ఎప్పుడు నిఘా ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా మండలం లో యాంటీ నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ బృందలతో తనిఖీలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. మండలంలో మత్తు పదార్థాల నివారణకు వెంకటాపూర్ పోలీసులు చేస్తున్న కృషి అభినందనీయమని డిఎస్పి కొనియాడారు. అనంతరం ములుగు డిఎస్పి రవీందర్ తో పాటు ములుగు సిఐ శంకర్, వెంకటాపూర్ ఎస్ ఐ జక్కుల సతీష్, పోలీస్ సిబ్బంది మండలం లోని వెలుతుర్లపల్లి క్రాస్ వద్దకు చేరుకొని రోడ్డు సేఫ్టీ కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు. ప్రమాదాల నివారణకు తీసుకోవా ల్సిన చర్యలపై డీఎస్పీ రవీందర్ కమిటీ సభ్యులతో చర్చించారు.





# టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు,పెన్నులు బహుకరణ..



కేసముద్రం, మార్చి 15, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ (డబ్ల్యు.టి.ఎల్.ఎం.) ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం కేసముద్రం జడ్పీ హైస్కూల్లోని 10వ,తరగతి విద్యార్థిని,విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులను బహుకరించారు.ఈ సందర్భంగా డబ్ల్యూ .టి .ఎల్ .ఎం. వ్యవస్థాపక అధ్యక్షులు పిల్లి కుమారస్వామి,పిల్లి సరిత మాట్లాడుతూ.. పదవ తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధపడుతున్న విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి భయాందోళనకు లోను కాకుండా నిర్భయంగా పరీక్షలు రాసి అగ్రశ్రేణి ఫలితాలు సాధించాలని అన్నారు.విద్యార్థులను ప్రోత్సహించే విధంగా సేవలందించినందుకు ట్రస్ట్ బాధ్యులకు స్కూల్ హెచ్.ఎం. చీకటి వెంకట్రాం నరసయ్య కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు చేతి సంతోష్, దాసరి ప్రశాంత్, ప్రధానోపాధ్యాయులు చీకటి వెంకట్రాంనర్సయ్య, ఉపాధ్యాయులు బి. లింగమూర్తి, టి.నాగమణి, జి. రోజా రాణి, ఈ శ్రీనివాస్, కె.రమేష్,జె. శిరీష,ఎస్ సుధాకర్, యు. సుజాత తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ డిపార్ట్మెంట్ లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి...



కేసముద్రం, మార్చి 15, మేజర్ న్యూస్ (సూర్య): లేబర్ డిపార్ట్మెంట్ లో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని కోరుతూ ఏఐసీటియు కార్మిక సంఘం మహబూ బాబాద్ జిల్లా అధ్యక్షులు వేముల వీరేష్,ఏఐసిటి యు జిల్లా కార్యదర్శి కంచ వెంకన్నల ఆధ్వర్యంలో శనివారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో ప్ల కార్డ్స్ ప్రదర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లేబర్ డిపార్ట్మెంట్ లో ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్స్,డాటా ఎంట్రీ ఆపరేటర్స్,ఏ ఎల్ ఓ,ఏ సి ఎల్,డీసీఎల్, జే సి ఎల్, పోస్టులను భర్తీ చేయాలని, అదేవిధంగా భవన,ఇతర నిర్మాణ కార్మికులు క్లైముల కొరకు ఆన్లైన్ దరఖాస్తులు తీసుకొని 10 నెలల కాలం దాటిన ఇంతవరకు సంక్షేమ బోర్డు నుండి వారి వారి ఖాతాలలో డబ్బులు పడకపోవడం మూలంగా లబ్ధిదారులు అనేకమైన ఇబ్బందులు పడుతు న్నారని,డబ్బుల కొరకు రోజువారీగా ఎదురు చూస్తున్నారని,ఇప్పటికైనా అట్టి డబ్బులను జమ చేయాలని అన్నారు. భవన,ఇతర నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా పనిముట్లు ఇవ్వాలని వీటితో పాటు అట్టి కార్మికులకు రుణ సౌకర్యం రూ.5 లక్షల నుండి 10 లక్షల వరకు కల్పించాలని వారు కోరారు.కార్మిక శాఖ బాధ్యతలు చూస్తున్న సీఎం రేవంత్ రెడ్డి వీటిని పరిశీలించాలని వారు కోరారు.వీటిని అమలు చేయనీచో దశలవారీగా పోరాటాలు చేపడతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐసిటి యు జిల్లా కోశాధికారి బొల్లోజు రామ్మోహన చారి, జిల్లా కార్యవర్గ సభ్యులు దారావత్ రమేష్,మాచర్ల వెంకన్న,పాము రవి, యాకన్న తదితరులు పాల్గొన్నారు.

# నూకల శ్రీ రంగారెడ్డికి మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్





**- నూకల శ్రీనివాస్ రెడ్డి చిత్రపటానికి నివాళి**

మరిపెడ,మార్చి 15,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడ్జర్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల శ్రీ రంగారెడ్డి కి పితృవియోగం కలిగింది.నూకల శ్రీ రంగారెడ్డి తండ్రి నూకల శ్రీనివాస రెడ్డి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని వారి స్వగృహంలో ఇటీవల మరణించారు.విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ శనివారం హైదరాబాదులో శ్రీనివాస్ రెడ్డి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం నూకల శ్రీ రంగారెడ్డిని పరామర్శించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆయన వెంట మహబూబాబాద్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుత రావు,జిల్లా మాజీ కో ఆప్షన్ అయూబ్ పాషా, మాజీ ఎంపీపీ గుగులోత్ వెంకన్న,బీఆర్ఎస్ మండల నాయకులు గుగులోత్ రాంబాబు నాయక్,తేజావత్ రవీందర్ నాయక్ వున్నారు.

# వేసవిలో రైతులు,కూలీలు జాగ్రత్తలు పాటించాలి

**- ఎండ సమయాల్లో విద్యుత్ మోటార్లు ఎక్కువగా వినియోగించుకోవద్దు**

**- పొద్దున సాయంత్రం చల్లటి వేళల్లో వ్యవసాయ క్షేత్రం కు వెళ్లాలి**

**- కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెదబోయిన ఐలమల్లు**



మరిపెడ,మార్చి 15,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు ఎండల తీవ్రత అధికంగా ఉండనున్నట్లు రాష్ట్ర వాతావరణ శాఖ వెల్లడించిన నేపథ్యంలో రైతాంగం అప్రమత్తంగా ఉండాలని,వ్యవసాయ క్షేత్రాలకు పనుల కోసం వెళ్లే రైతులు కూలీలు తగు జాగ్రత్తలు పాటించాలని కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలమల్లు సూచించారు.శనివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఎంపీడీవో సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్న కారణంగా రైతులు ఉదయం సాయంత్రం వేళల్లో మాత్రమే వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లాలని సూచించారు.మరో మూడు రోజులపాటు ఇదే విధంగా వాతావరణం ఉంటుందన్న నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలు అవసరం అన్నారు. పంటలకు సంబంధించి వ్యవసాయ అధికారులు సూచించిన సలహాలు పాటించాలని,ఎండ సమయాల్లో విద్యుత్ మోటార్లు ఎక్కువ సమయం నడిపించడం వల్ల కాలిపోయే ప్రమాదం ఉందన్నారు. అత్యవసర సమయాల్లో పొలం పనులకు రైతులు, వ్యవసాయ కూలీలు శరీరానికి సరిపడా నీటిని తీసుకోవాలని సూచించారు.

# భవిష్యత్తు అంతా కృత్రిమ మేధస్సుపైనే...





**మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి...**

**కృత్రిమ మేధస్సుకు ఎంపికైన ఎంపీపీఎస్ ఇంటికన్నె..**

కేసముద్రం, మార్చి15, మేజర్ న్యూస్ (సూర్య): భవిష్యత్తు అంతా కృత్రిమ మేధస్సు పైనే ఆధారపడి ఉంటుందని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. పైలెట్ ప్రాజెక్టు లో భాగంగా కేసముద్రం మండలంలోని ఇంటికన్నె ప్రాథమిక పాఠశాల కృత్రిమ మేధస్సు కు ఎంపికైంది. శనివారం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై 3 నుండి 5వ, తరగతి విద్యార్థులు పాఠ్య, సహా పాఠ్య అంశాలతో పాటు కృత్రిమ మేధస్సు పై పరిజ్ఞానం ఉండుటకు చేపట్టిన శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ కాలేరు యాదగిరి మాట్లాడుతూ.. అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో భవిష్యత్తు అంతా కృత్రిమ మేధస్సుపై ఆధారపడి ఉంటుందని, రోబోలు వార్తలు చదవడం, ఇంటి పనులను చక్కదిద్దడం లాంటి కీలకమైన పనులన్నీ మనుషులతో సంబంధం లేకుండా యంత్రాలతోనే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎడ్ల సంపత్ రెడ్డి, ఇంటికన్నె ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శారదా బాయి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెంజీ, గ్రామ కార్యదర్శి సరితా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉన్నతంగా చదువుకుంటేనే సమాజంలో విలువ గౌరవం లభిస్తుంది

### దాసగాని ఇస్తారి గౌడ్ జ్ఞాపకార్థం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేత

### - ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ గౌడ్



దేవరుప్పుల మార్చి 15 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన దాసగాని ఇస్తారి గౌడ్ జ్ఞాపకార్థం జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాల నీర్మాలలో పదవ తరగతి చదువుచున్న విద్యార్థులకు శనివారం పరీక్ష ప్యాడ్లు పెన్నులు అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షురాలు దాసగాని సుమ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పట్టుదల ఆలోచన క్రమశిక్షణ ఉండాలన్నారు. గొప్ప వ్యక్తులను చూసి ఈర్ష పడకుండా వారు ఎలా ఎదిగారో చూసి నేర్చుకోవాలన్నారు. గతంలో పూర్వీకులకు చదువుకునేందుకు సౌకర్యాలు లేవనీ, ఇప్పుడు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని వాటిని విద్యార్థులు సమర్థవంతంగా వినియోగించుకొని చదువుకోవాలని కోరారు. ఉన్నతంగా చదువుకుంటేనే సమాజంలో విలువ గౌరవం ఉంటుందన్నారు. సమాజంలో ఉన్నందుకు ఉన్నతమైన చదువు చదివి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాలని విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని పట్టుదలతో చదువుకొని విజయాలు సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసగాని లక్ష్మి సింగారపు రమేష్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు ఉపాధ్యాయులు సజ్జన్ రావు సురేష్ బాబు రాధిక రామ్మోహన్ గీత శృద కీర్తి విద్యార్థులు పాఠశాల సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురువుల...... తల్లిదండ్రుల.... ఆశయాలు నెరవేర్చాలి

### - మరిపెడ టీఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్



మరిపెడ,మార్చి 15,మేజర్ న్యూస్(సూర్య):విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని చదువుపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి తల్లిదండ్రులు, గురువుల ఆశయాలను నెరవేర్చే విధంగా ముందుకెళ్లాలని మరిపెడ టీఎస్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తర్ అన్నారు.శనివారం మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్లో పేరెంట్స్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సెస్సీ తర్వాత విద్యార్థులు ఏది చదవాలనే అంశంపై విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన సదస్సు నిర్వహించారు.ముందుగా ఇటీవల విద్యార్థులు విహార యాత్రకు వెళ్లిన వింతులు, విశేషాలను ప్రొజెక్టర్ ద్వారా ప్రదర్శించారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎన్నో ఆశయాలతో పిల్లల చదువుకు నానా ఇబ్బందులు పడతారని, వారి ఆశయాలు నెరవేర్చే విధంగా భాగా చదువుకొని ప్రయోజకులు కావాలన్నారు. విద్యార్థులకు ఆసక్తి ఉన్న సబ్జెక్టు ఎంచుకొని చదువుకునేల వారిని ప్రోత్సహించాలే తప్పా మనం అది చదువు, ఇది చదువు అని వారికి ఇష్టం లేని సబ్జెక్టును బలంతగా రుద్దవద్దన్నారు.ఎస్సెస్సీ పరీక్షలు ఈ నెల 21 నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తల్లిదండ్రులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ పేరెట్స్ కమిటీ మాజీ అధ్యక్షుడు గండి విష్ణు,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేసవి కాలం దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి




### -జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధి కారి డాక్టర్.జి మురళీర్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి.15, మేజర్ న్యూస్ (సూర్య):రాష్ట్రంలో మరియు జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్న%శీ%దున వేసవి కాలంలో తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు “వడదెబ్బకు” గురయ్యే అవకాశం కలదని ప్రజలందరూ తగిన జాగ్రతలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్.జి మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. వడ దెబ్బలక్షణాలు : వేసవికాలంలో వడ దెబ్బకు గురైనప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండి పోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం (తగ్గడం), మూత్రం గాఢ పసుపు రంగులో ఉండి మంట రావడం, పాక్షిక లేదా పూర్తి అపస్మారక స్థితిలోకి వెళ్ళే అన్ని లక్షణాలు గాని లేక కొన్ని లక్షణాలు గాని కనిపిస్తాయని పేర్కొన్నారు. ప్రథమ చికిత్స : వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే నీడ గల ప్రదేశానికి చేర్చాలి, శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి, ఎండ దెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగ, కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు, పప్పుకట్టు, ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి, సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించాలన్నారు. ప్రథమ చికిత్స చేసిన తరువాత దగ్గరలో గల ఆరోగ్య కేంద్రం/ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాలని తెలిపారు.

జాగ్రత్తలు వడ దెబ్బ తగలకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగడం/ఆడటం చేయరాదు, తప్పనిసరి పరిస్థితులలో ఎండలోకి వెళితే గొడుగు, టోపీ, తెల్లని రుమాలు తప్పక ధరించాలి, తెల్లని నూలు వస్త్రాలు ధరించాలి, నీరు మరియు ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి, మత్తు పానీయాలు తీసుకోరాదు, ముఖ్యంగా ఇంటివద్ద వుండే పిల్లలు, 60 సం.ల. పై బడిన వారు, అనారోగ్యంతో బాధపడేవారు తరచుగా మంచినీరును మరియు ఓఆర్ఎస్ ను త్రాగలని, ఒకవేళ నోరు ఎండుకపోవడం, దాహం వేయడం లక్షణాలు వుంటే దగ్గరలోని ఆశా కార్య కర్తను సంప్రదించాలని తెలిపారు. అలాగే బయట పనికి వెళ్ళేవారు ఉదయం 12 గంటలలోపు మరియు సాయంత్రం 4 గంటల తదుపరి పనిచేసుకొవాలని మధ్యాహ్నం విశ్రాంతి తీసుకోవాలన్నారు. ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉప కేంద్రం, ఆశా కార్య కర్త వద్ద, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామ పంచాయత్ లలో ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో కలవు కావున అవసరం ఉన్నవారు ఉపయోగించుకోగలరని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడ దెబ్బకు గురి కాకుండా చూసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా వేసవి కాలంలో వచ్చే వ్యాధుల పై పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించాలి





### -అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కె వీరబ్రహ్మచారి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి,15,మేజర్ న్యూస్ (సూర్య):జిల్లాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సాగునీరు అందించాలనీ అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మచారి అన్నారు.శనివారం అదనపు కలెక్టర్ రెవెన్యూ ఛాంబర్ లో వ్యవసాయ, సాగునీటి పారుదల శాఖ అధికారులతో కలిసి సాగునీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి సరఫరా కు సంబంధించి ప్రణాళిక ప్రకారం ప్రత్యేక శ్రద్ధ వహించి రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.కొన్ని కొన్ని చోట్ల సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని సూచించారు.జిల్లాలోని కెనాల్స్,బోర్ వెల్స్, ఇతర సాగునీటి వనరులను సంరక్షించాలని, సాగునీరు సరఫరా లో రైతులకు రైతులకు మధ్య కొన్నిచోట్ల ఘర్షణలు జరుగుతున్నాయని అలాంటి సంఘటనలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రస్తుతం జిల్లాలో సాగునీరుకు ఎలాంటి ఇబ్బందులు లేవని రానున్న రోజుల్లో కూడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రత్యేక బృందాలు నిత్యం అందుబాటు ఉంటు వాటర్ సోర్సెస్లను పరిశీలిస్తూఉండాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, ఇరిగేషన్ ఎస్ఈ స్వర్గం నరసింహారావు, ఇరిగేషన్ వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కుష్ఠు వ్యాధిగ్రస్తులను గుర్తిద్దాం

### - మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి నాయక్



మరిపెడ,మార్చి 15,మేజర్ న్యూస్(సూర్య):తెలంగాణ ప్రభుత్వం జాతీయ కుష్ఠు నిర్మూలన కార్యక్రమం లో భాగంగా కుష్ఠు వ్యాధిగ్రాస్తుల గుర్తింపు ఉద్యమం ఈ నెల మార్చి 16 వ తారీకు నుంచి మార్చి 31 వరకు కొనసాగుతుందని మరిపెడ పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు.ఈ మేరకు శనివారం ఆయన మరిపెడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆశాలు ఏఎన్ఎంలతో సమావేశం నిర్వహించి కార్యాచరణ పై దిశా నిర్దేశం చేశారు.ఏఎన్ఏం లకు శిక్షణ కార్యక్రమం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శిక్షణ నిర్వహించారు.ప్రతి ఆశ,ఏఎన్ఎం ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు లెప్రసీ లక్షణాలు ఉన్నవారిని గుర్తించాలన్నారు.కుష్ఠు మైక్రో బాక్టీరియం లెప్రే అనే బాక్టీరియా వలన వచ్చే అతి సామాన్యమైన వ్యాధి అని కుష్ఠు వ్యాధి ముఖ్యంగా చర్మానికి,నరాలకు సోకుతుందన్నారు.కుష్ఠు వ్యాధి మచ్చలు సహజ చర్మపు రంగు కంటే తక్కువ లేదా ఎరుపు లేదా రాగి రంగు కలిగి ఉంటాయన్నారు. మచ్చలపై స్పర్శ,నొప్పి ఉండదని,దేహంలో ఏ ప్రదేశంలోనైనా రావచ్చున్నారు.కుష్ఠు వ్యాధి చాలా నెమ్మదిగా పెరిగి, వ్యాధి లక్షణాలు బహిర్గతం కావటానికి సగటున 3 సంవత్సరాల నుండి 5 సంవత్సరాల వరకు పడుతుందన్నారు.ప్రారంభం దశలో గుర్తించి యం డి టి చికిత్స అందిస్తే కుష్ఠు వ్యాధి అంగవైకల్యానికి దారితీయదని,వ్యాధి చికిత్స అన్ని ఆరోగ్య కేంద్రములలో ఉచితముగా చేస్తారన్నారు.ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి,సూపర్ వైజర్ కృష్ణ,సుదర్శన్, లక్ష్మికుమారి,పద్మ,పల్లె దవాఖాన సిబ్బంది,ఏఎన్ఎం లు,ఆశాలు పాల్గొన్నారు.

### సాంకేతికతతో ఉన్నత చదువులకు మార్గదర్శం

### విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలకు రాచమార్గం

### ఎంఈఓ బుధారపు శ్రీనివాస్,



పెద్దవంగర, మార్చి 15, (సూర్య న్యూస్)సాంకేతిక పరిజ్ఞానంతోనే ఉన్నత చదువులకు రాచ మార్గమని ఎంఈఓ బుధారపు శ్రీనివాస్ అన్నారు. ప్రాథమిక స్థాయి అభ్యాసన సామర్థ్యాలను విద్యార్థులకు పెంపొందించేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న నూతన విద్యా బోధన విధానాలలో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ సామర్థ్యాల సాధనలో వెనుకబడిన విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కృత్రిమ మేధా (ఎ ఐ) వినియోగించడానికి ప్రభుత్వం ఒక అడుగు ముందుకు వేసి బోధనాభ్యాసన ప్రక్రియలో వినియోగిస్తున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా (ఆల్– అసేస్టెడ్ లాంగ్వేజ్ లెర్నింగ్) మరియు (ఏఎంఎల్ –అస్సేస్టెడ్ మ్యాథమెటిక్స్ లెర్నింగ్) ద్వారా 3,4 మరియు 5వ తరగతులలో టీచర్ సపోర్టెడ్ విద్యార్థుల అభ్యాసం సామర్థ్యాలను పెంపొందించేందుకు ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి బుధారపు శ్రీనివాస్ ప్రారంభించారు. మహబూబాబాద్ జిల్లాలో మొత్తం ఏడు పాఠశాలను ఎంపిక చేయగా అందులో మండల నుండి ఒకే ఒక్క పాఠశాల ఎంపీపీఎస్ పెద్దవంగర ఎంపిక అయిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.విజయ్ కుమార్, ఎంపీపీఎస్ పెద్దవంగర ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వాతి, సునీత, ఉపాధ్యాయులు కవిరాజు, ప్రదీప్, అంబాభవాని, అనూష, సురేష్, సిఆర్పిలు సంతోష్, నిరంజన్, రమాదేవి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

### అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలి

### - విద్యుత్ శాఖ డీఈ జి.మధుసూదన్



మరిపెడ,మార్చి 15,మేజర్ న్యూస్(సూర్య):వేసవిలో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరాకు నిరంతరాయంగా కృషి చేయనున్నట్లు విద్యుత్ శాఖ డీఈ జి.మధుసూదన్ అన్నారు.మరిపెడ మండలం ఎల్లంపేట విద్యుత్ సబ్ స్టేషన్లో చిన్నగూడూరు, ఎల్లంపేట సబ్ స్టేషన్ పరిధిలోని విద్యుత్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా తెలంగాణ స్టేట్ సీఎండీ వరుణ్ రెడ్డి అందజేసిన లైన్మెన్ టూల్ కిట్టును సిబ్బందికి శనివారం అందజేశారు.ఈ సందర్భంగా డీఈ మాట్లాడుతూ వేసవిలో వీచే గాలిదుమారాలకు విద్యుత్ అంతరాయం కలుగకుండ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. సమస్య వస్తే తక్షణమే పరిష్కరించేల సిబ్బంది ప్రత్యేక చొరవచూపాలని సూచించారు.అదేవిధంగా విద్యుత్ను ఉపయోగించి ఆకేరు,పాలేరు వాగుల్లో చేపలు పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.విద్యుత్ సరఫరాతో ఇటీవల పలువురు తమ విలువైన ప్రాణాలు కోల్పోయారని, ఇక నుంచి వాగుల్లో విద్యుత్ ద్వారా చేపలు పడుతున్న వారి వివరాలను తమ సిబ్బందికి గానీ,తమ కార్యాలయానికి గానివివరాలను తమ సిబ్బందికి గానీ,తమ కార్యాలయానికి గానీ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లంపేట, చిన్నగూడూరు సబ్ స్టేషన్ ఏఈలు అజయ్,నవ్య,సబ్ ఇంజనీర్ రుబీనా,లైన్మెన్లు, లైన్ ఇన్స్పెక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

# సకాలంలో సాగునీరు

# అందక ఎండిపోయిన వరి పంటలు




### ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేలు నష్ట పరిహారం అందించాలని డిమాండ్

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ఆధ్వర్యంలో రాస్తారోకో

దేవరుప్పుల మార్చి 15 మేజర్ న్యూస్ (సూర్య):ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంటలకు సకాలంలో సాగునీరు అందక ఎండిపోయి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందించాలని శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని జనగామ – సూర్యాపేట జాతీయ ప్రధాన రహదారిలో సీపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నవాబుపేట రిజర్వాయర్ ద్వారా చెక్ డ్యామ్ లు, చెరువులు, కుంటలను నింపకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటి పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కరెంట్ సరఫరా అంతంతమాత్రంగానే ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకోవాలని ఎండిపోయిన వరిపంట పొలాలను సర్వే చేయించి రైతులకు ఎకరానికి రూ.50 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం కల్లబొల్లి మాటలతో కాలం వెళ్ళదీస్తుందని అన్నారు. రైతు రుణమాఫీ 2014 నుండి 2023 లోపు రైతులందరికీ రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయాలని, సాగు చేస్తున్న భూములకు రైతు భరోసా అందించాలని, రిజర్వాయర్లు నుండి నీరు అందించి రైతుల పంటలను ఎండిపోకుండా చూడాలని లేని యెడల రైతులను ఏకం చేసి సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఇంటి వెంకట్ రెడ్డి నాయకులు రెడ్డిరాజుల నారాయణ చింత మైసయ్య సాలయ్య దాసగాని సుమ యాకన్న సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమా రేషన్ చేయించి ఎకరానికి 50వేల నష్టపరిహారం అందించాలి



### పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో

పాలకుర్తి మార్చ్ 15 మేజర్ న్యూస్ (సూర్య)ఎండిన పంట పొలాలను సర్వే చేయించి ఎంత మంది రైతులు నష్టపోయారు అని గుర్తించి ఎకరానికి 50వేల రూపాయల నష్టపరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని రాస్తారకో నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటుంటే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బాగా సేవ చేస్తున్నామని కల్లబొల్లి మాటలతో కాలం వెళ్ళదిస్తుందన్నారు. పాలకుర్తి లో ఉన్న రిజర్వాయర్ గత ప్రభుత్వం నిధులు కేటాయించి పనులు ప్రారంభించిన నేడున్న ప్రభుత్వం పూర్తి చేయకపోవడం చెరువులు కుంటలు నింపకపోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని. ప్రభుత్వాలు రైతుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని. రైతాంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. రైతులు కోట్లాది రూపాయలు అప్పులు తెచ్చి అధిక వడ్డీలు కడుతున్నారని.మార్చి నాటికి భూగర్భ జలాలు మరింత అడుగంటి పోయే ప్రమాదం ఉందని. దేవాదుల సామర్థ్యం పూర్తిస్థాయిలో వినియోగించుకోకపోవడం వల్ల రైతులకు శాపంగా మారింది అన్నారు.ప్రభుత్వం ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోకపోవడం వల్లనే రైతుల పంటలు ఎండిపోతున్న ఈ దుస్థితి ఏర్పడిందన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల ఎండిపోయిన పంటలను సర్వే చేసి నష్టపరిహారం అందించాలని లేనియెడల రైతులను ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, వివిధ గ్రామాల నాయకులు పనికిరా భాస్కర్, నక్క రవి, సాయిలు, పి సాంబయ్య, కౌడగాని మల్లేష్, యాదనాల చిరంజీవి, మామిడాల సోమయ్య, సోమ నరసయ్య, టి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ వీర బ్రహ్మచారి.



నర్సింహుల పేట మార్చి 15 సూర్య మేజర్ న్యూస్. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ వీర బ్రహ్మచారి. శనివారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన జాయింట్ కలెక్టర్ వీర బ్రహ్మచారి అనంతరం ఇంద్రకీలాద్రి కొండపై వెలసిన శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు వేద పండితులు పుష్పగుచ్చనిచ్చి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నాగరాజు, ఎంపిడిఓ యాకయ్య,డిటి,గిర్దవర్ మరియు తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీతానగరం పాఠశాలలో (పీటీఎం) - పేరెంట్ టీచర్ సమావేశంలో తల్లితండ్రులతో ముఖా ముఖి చర్చ..

### -విద్య తో పాటు క్రమశిక్షణ అవసరం.

### - ప్రధానోద్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్





గూడూరు మార్చి 15 మేజర్ న్యూస్ (సూర్య )శనివారం రోజు మండలంలోని సీతానగరం పాఠశాలలో పీటీఎం – పేరెంట్ టీచర్ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి దేవేందర్ ముదిరాజ్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి తల్లిదండ్రులు హాజరై పాఠశాల విద్యాభివృద్ధికి తగిన సూచనలు సలహాలు ఇచ్చారు

అనంతరం ప్రధానోపాధ్యాయులకు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ పిల్లలకు విద్య తో పాటు క్రమశిక్షణ అవసరం అని, పిల్లలపై ఉపాధ్యాయుల బాధ్యత ఎంత ఉంటుందో తల్లితండ్రుల బాధ్యత కూడా అంతే ఉంటుందని,ఇంటిదగ్గర పిల్లలను గమనిస్తూ ఉండాలని,అలాగే పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. అనంతరం తల్లి తండ్రులు మహేందర్, కొమ్మాలు,వరలక్ష్మి,రవి లు సంయుక్తంగా మాట్లాడుతూ పిల్లలు ప్రాజెక్ట్ వర్క్ చేయడం బాగుందని, అభ్యసన సామర్థ్యాలు మెరుగు పడుతున్నాయని, పాఠశాల అభివృద్ధికి మా సహకారం ఎల్లవేళలా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీలత, రజిత, పద్మ, వీరమ్మ, లక్ష్మయ్య, మహేందర్, సదయ్య, రవి, వరలక్ష్మి, కొమ్మాలు, సుశీల, కళ్యాణి, రమేష్,రాజు పాల్గొన్నారు.

# పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం దశదినకర్మ, సంతాపసభ






**ఘనంగా నిర్వహించిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి , పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి**

పాలకుర్తి మార్చ్ 15 మేజర్ న్యూస్ (సూర్య)వాకలి ఐలమ్మ మనవడు, పాలకుర్తి మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రం దశదినకర్మ మరియు సంతాపసభ పాలకుర్తి మండల కేంద్రంలోని రెడ్డి గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి లు హాజరై, చిట్యాల రామచంద్రం గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రఘాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా పాలకుర్తి శాసన సభ్యురాలు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ చిట్యాల రామచంద్రం పాలకుర్తి గ్రామానికి ఎంతో సేవ చేసిన గొప్ప నాయకుడు. ఆయన ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేశారు. ఆయన నాయకత్వంలో పాలకుర్తి గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగింది. ప్రజల మన్ననలను పొందిన నాయకునిగా ఆయన సేవలను గుర్తించాల్సిన అవసరం ఉంది. ఆయన కుటుంబ సభ్యులకు, అనుచరులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయంగా ఉంటాయి. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యత మనందరిపై ఉంది అని పేర్కొన్నారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చిట్యాల రామచంద్రం కాంగ్రెస్ పార్టీకి తక్కువ సమయంలోనే అత్యంత నమ్మకమైన నాయకుడుగా. ఆయన తన రాజకీయ జీవితం మొత్తం ప్రజాసేవకే అంకితం చేశారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన కృషి అమూల్యమైనది. ఆయన తన పదవికాలంలో రైతులు, కార్మికులు, పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించారు. ఆయన లేనిలోటును భర్తీ చేయడం అసాధ్యం. కానీ, ఆయన చూపిన మార్గంలో కొనసాగడం ద్వారా, ఆయన ఆశయాలను సాకారం చేయడం ద్వారా నిజమైన గౌరవం అర్పించగలం. ఆయన కుటుంబానికి, మిత్రులకు మా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుంది అని ఆమె అన్నారు. అదేవిధంగా పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజా సేవలో ముందుండే నాయకులుగా యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డి లు ఈ కార్యక్రమాన్ని స్వయంగా నిర్వహించడం ప్రశంసనీయమని రామచంద్రం కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పాలకుర్తి ఐలమ్మ మార్కెట్ చైర్మన్ మంజుల, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాకిరాల హరిప్రసాద్, ఎర్రబెల్లి రాఘవరావు,చిలివేరు కృష్ణమూర్తి,పాలకుర్తి మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు,వర్రె వెంకన్న, కమ్మగాని నాగయ్య, మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ పార్టీల , కులసంఘాల నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొని, రామచంద్రం గారికి తమ అంజలి అర్పించారు.

# కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభోత్సవం





తరిగొప్పుల మార్చ్ 15 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థి బోధన సోపానం అర్థం చేసుకుంటున్నాడా లేదా అనే ఆర్టిఫిషియన్స్ ఇంటెలిజెన్స్ గుర్తించి విద్యార్థులకు అర్థం కాకపోతే సరళమైన మార్గంలో అర్థమయ్యిందుకే మరింత మెరుగైన పద్ధతిలో ఈ సాఫ్ట్వేర్ అందిస్తున్నామని ఎంఈఓ జానకి అన్నారు శనివారం రోజున తరిగొప్పుల మండలంలోని ఎంపీపీ ఎస్ అబ్దుల్ నాగారంలో ఎఫ్ ఎల్ ఎన్ నువ్వు భాగంగా విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత బోధన కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా ఎంఈఓ జానకి కాంప్లెక్స్ హెచ్ఎం భానోత్ రవీందర్ పాఠశాల దాత తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ అర్జున సంపత్ రెడ్డి గార్లచే విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పిల్లలకు ఉపయోగించి విద్యా ప్రణాళిక రూపొందించామని విద్యార్థులు పట్టణ గణిత సామర్థ్యాలను మెరుగుపరిచి లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమమును ప్రవేశపెట్టిందని కాంప్లెక్స్ హెచ్ఎం రవీందర్ అన్నారు పాఠశాల ప్రధాత అర్జుల సంపద రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన అన్ని వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అవరోధించాలని ఆకాంక్షిస్తూ పాఠశాల అభివృద్ధికి తనవంతు సహాయంగా ఎల్లవేళలా ఉంటుందని వారు తెలిపారు అబ్దుల్ నాగారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి సహకారంతో ఎఫ్ ఎల్ ఎన్ ఏ ఎక్స్ ఎల్ ఏ వన్ కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేశామని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి తెలిపారు ఈ కార్యక్రమంలో ఏపీసీ అధ్యక్షులు అర్జుల లక్ష్మి సుంకరి పారిజాత ఉపాధ్యాయులు సంపత్ సుజాత స్వరూప పెద్దన్న మరియు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మలకపేట భక్తాంజనేయ స్వామి దేవస్థాన నూతన కమిటీ ఎన్నిక.

## ఎమ్మెల్యే రేవూరిని కలిసిన నూతన ఆలయ కమిటీ సభ్యులు..

## కార్యవర్గ నియామక పత్రాన్ని అందజేసిన ఎమ్మెల్యే రేవూరి...





పరకాల రూరల్ మార్చి 15 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం మలకపేట శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ నూతన పాలకవర్గ సభ్యులు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ని శనివారం వారి స్వగృహం నందు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి దేవదాయ శాఖ నుండి వచ్చిన ఉత్తర్వులు శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థాన కమిటీ నూతన పాలకవర్గానికి అందజేశారు. కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎల్లవేళల నా సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అభినందించారు ఆలయ నూతన కమిటీ సభ్యులు అమీరు మహేందర్. దొమ్మటి శంకరయ్య. బిల్లా రాజిరెడ్డి. చలమల రాజిరెడ్డి. దేవ జ్యోతి. ఎన్ బాలరాజు. పి రాంప్రసాద్ వీరిని కార్యవర్గ సభ్యులుగా నియమిస్తూ ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి. కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి. మలకపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారాయణ. పరమేశ్వర్. కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకుప్యాడ్లు పంపిణీ చేసిన వేం చారిటబుల్ ట్రస్ట్

## విద్యార్థులుఉన్నత శిఖరాలను అధిరోహించాలి....

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి



నెల్లికుదురుమార్చి 15 మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులుశ్రద్ధతో చదివిఉన్నత శిఖరాలను అధిరోహించాలనిబ్లాక్ కాంగ్రెస్అధ్యక్షులు ఎదల్ల యాదవరెడ్డి అన్నారు.శనివారంమండలంలోని మునిగల వీడు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో వేం చారిటబుల్ ట్రస్ట్ సహకారంతోహెచ్ఎంస్వప్న అధ్యక్షతనపదవ తరగతి విద్యార్థులకుప్యాడ్లు పెన్నులు,పెన్సిల్లు పంపిణీ చేశారు.అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుయాదవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అత్యధిక శ్రద్ధతో చదివిఅత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మాజీ జెడ్పిటిసి హేచ్చ్ వెంకటేశ్వర్లు,,జగన్ బాబు,ప్రవీణ్ మునిగలవీడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇసంపెల్లి వెంకటేష్, మునిగలవీడు గ్రామ మాజీ సర్పంచ్ పట్నంశెట్టి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇసంపెల్లి యాకయ్యతదితరులున్నారు

# పిల్లల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి



## పిల్లల ఉన్నతికి తల్లిదండ్రులు కృషి చేయాలి

## - ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య

దేవరుప్పుల మార్చి 15 మేజర్ న్యూస్ (సూర్య):పిల్లలు ఉన్నత స్థాయి చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, విద్యపట్ల వారుకూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు అంబటి అంజయ్య సూచించారు. దేవరుప్పుల మండలంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల సింగరాజపల్లిలో శనివారం తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రుల ముందు కథలు చెప్పడం రాయడం పద్యపఠనం భాషా పరిజ్ఞానం చతుర్విధ ప్రక్రియలు ప్రాజెక్ట్ పనులకు సంబంధించిన పోటీలు నిర్వహించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పిల్లలు ఉన్నత స్థాయి చదువుల్లో రాణించాలంటే తల్లిదండ్రుల పాత్ర చాలా ముఖ్యమని, విద్యపట్ల వారు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రుల గురించి సూచనలు, సలహాలు ఇచ్చారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యా బోధన చేస్తున్నారా? లేదా? పిల్లలు బాగా చదువుతున్నారా ? అనే విషయాలు



తెలుసుకోవాలంటే ప్రతీ తల్లిదండ్రి ఉపాధ్యాయులు నిర్వహించే సమావేశాలకు తప్పనిసరి హాజరుకావాల్సి ఉంటుందని అన్నారు. పిల్లలు ఎలా చదువుతున్నారు. వారికి ఎలాంటి సమస్యలు ఉన్నాయి. అనే విషయాలను తల్లిదండ్రులు తెలుసుకోవాలంటే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలకు వస్తే పిల్లల సామర్థ్యం తెలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవి చైతన్య సునీత విద్యార్థుల తల్లిదండ్రులు రాజు జ్యోతి నరేష్ ఉమ సోమలక్ష్మి పాఠశాల సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుష్ఠి వ్యాధి నివారణ పై ఇంటింటి సర్వే




వరంగల్ ప్రతినిధి మార్చి15 మేజర్ న్యూస్(సూర్య) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాల మేరకు నేడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వరంగల్ నందు ఎల్సిడిసి ఇంటింటికి కుష్ఠి వ్యాధి పై అవగాహన,వ్యాధి నిర్ధారణ సర్వే కొరకు నోడల్ ఆఫీసర్ తో శిక్షణ శిబిరం నిర్వహించడం జరిగింది. అనంతరము సర్వే కి సంబంధించిన మెటీరియల్స్ డిస్ట్రిబ్యూషన్ చేశారు.జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ ఆచార్య మాట్లాడుతూ వరంగల్ జిల్లాను కుష్టు నివారణ జిల్లాగా చేయడానికి ప్రతి ఇంటికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు ,ఆరోగ్య పర్యవేక్షకులు, ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు గృహ సందర్శన చేసి ఎవరికైనా ఎలాంటి అనుమానిత మచ్చలు ఉన్న వాటిని పరీక్షించి వెంటనే వైద్యాధికారి ద్వారా పరీక్షలు నిర్ధారణ చేయాలన్నారు. పరీక్షల ద్వారా నిర్ధారణ చేసి వారికి కావలసిన కుష్టి నివారణ కొరకు మందులు పంపిణీ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం ఈనెల 17 నుండి 30 తారీఖు వరకు నిర్వహిస్తున్నారని తెలిపారు.కుష్టి వ్యాధి సాధారణంగా అన్ని వ్యాధులు లెక్కనే వచ్చే వ్యాధి,దీనిని ఎవరు కూడా నిర్లక్ష్యం చేయకుండా తగిన చికిత్సలు తీసుకుంటే నయమవుతుంది,కాబట్టి వైద్య ఆరోగ్యశాఖ సూచనల మేరకు తగు చికిత్సలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ నర్సింహారెడ్డి,డీపీఎంఓ లు అనుపమ ,వెంకన్న,నోడల్ అధికారులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాలకు బయలుదేరిన బి జె పి ప్రభ బండ్లు.



నర్సంపేట, మార్చి 15,మేజర్ న్యూస్ (సూర్య):హెూళీ పండుగ వచ్చింది అంటే గుర్తుకు వచ్చేవి ప్రభ బండ్లు.రాజకీయ పార్టీలు వారి రాజకీయ జెండాలతో కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి జాతరకు ప్రభ బండ్లను యాత్రగా డప్పు, డి జె శబ్దాలతో కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ ఈ క్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్తాబైన బి జె పి పార్టీ 10 ప్రభ బండ్లలను తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర శ్రీనివాస్, మరియు అన్ని మండల అధ్యక్షులు బిజెపి నాయకులు పాల్గొన్నారు

## దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సన్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కాజీపేట మార్చి 15 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట రైల్వే జంక్షన్ దక్షిణ మధ్య రైల్వే ఉద్యోగుల సంఘం, కాజీపేట ఆరు బ్యాచిల వారి ఆధ్వర్యంలో కాజీపేట సంఘ్ కార్యాలయం వేదికగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను డిప్యూటీ డివిజనల్ సెక్రెటరీ చింతామణి, సెంట్రల్ వర్కింగ్ కమిటీ మెంబర్ సాదినేని వెంకటరమణ మరియు కాజీపేట నాయకులు సంయుక్తంగా నిర్వహించిన మహిళామృతుల ఆటల పోటీల ను డివిజన్ నాయకురాలు మహాలక్ష్మి నిర్వహించారు. ఈ పోటీలలో బ్రాంచీల సెక్రటరీ చైర్మన్ ఆఫీస్ బేరర్ ఉద్యోగులు మరియు మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంజనీరింగ్ బ్రాంచ్ సెక్రటరీ కోదాటి ప్రదీప్ ఇతర బ్రాంచీలకు సంబంధించిన సెక్రెటరీ లు బల్విందర్ సింగ్, అభిలాష్, ముస్తాక్, మధు, పాక రాజ్ కుమార్, కోటేశ్వరరావు, కృష్ణ, నవతా, శ్రీదేవి, స్వప్న, హరిత, సంజీవ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో జర్నలిస్టు మృతి



డోర్నకల్ మార్చ్ 15: మేజర్ న్యూస్ (సూర్య)అనారోగ్యంతో జర్నలిస్టు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లాలో శనివారం చోటు చేసుకుంది డోర్నకల్ మండలం ముల్కలపల్లి గ్రామానికి చెందిన ఎర్రోజు వెంకటేష్ (30) అనే జర్నలిస్టు అనారోగ్యంతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారు తెలిపారు. దీనితో గ్రామంలో విషాదం ఛాయలు అలుముకున్నాయి.అతని మృతిపట్ల పలువురు జర్నలిస్టులు సంతాపం వ్యక్తం చేశారు.

# “రైతన్న మేలుకో - ఆరోగ్యాన్ని కాపాడుకో”






**- సేంద్రియ ఎరువులు వాడుతూ పర్యావరణాన్ని కాపాడుకుందాం**

**- నవ క్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో నేరెళ్ల గ్రామంలో బైక్ ర్యాలీ**

కమలాపూర్ మార్చ్ 15 మేజర్ న్యూస్ సూర్య :- కమలాపూర్ మండలంలోని నేరెళ్ళ గ్రామంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ వారి ఆర్థిక సహకారంతో - నవ క్రాంతి ఉత్పత్తి దారుల సంస్థ వారి ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. బిసిఐ ప్రాజెక్ట్ సిబ్బంది కంచం అనిల్ మాట్లాడుతూ అత్యంత విషపూరితమైన పురుగుల మందులు ( హెచ్ హెచ్ పి పాన్ గ్రూప్ జి 3) పంటకు వాడటం వలన మనుషుల ఆరోగ్యానికి, పర్యావరణానికి హాని కలిగిస్తాయన్నారు. మనుషుల ఆరోగ్యానికి దీర్ఘకాలంలో కాన్సర్ రావడంతో పాటు హార్మోన్స్ పైన ప్రభావం చూపిస్తాయన్నారు. భావి తరాల పిల్లలలో కూడా శారీరక మానసిక వైకల్యాన్ని కలిగిస్తాయని తెలిపారు. పర్యావరణం పై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపి పక్షులు, జలచరాలు,జంతువులకు ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. అనంతరం గ్రామ రైతులతో కలిసి బైక్ ర్యాలీ తీశారు. “రైతు అన్న మేలుకో- ఆరోగ్యాన్ని కాపాడుకో” వాడుదాం వాడుదాం -సేంద్రీయ ఎరువులను వాడాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బీసీఐ క్షేత్ర సిబ్బంది రాజేందర్, రాకేష్ సతీష్,నేరెళ్ళ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కెవికె లో సుగంధ ద్రవ్యాల పై ముగిసిన శిక్షణ శిబిరం








వరంగల్ ప్రతినిధి మార్చి15 మేజర్ న్యూస్(సూర్య)పీవీ నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం వరంగల్ లో ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాజన్న ఆధ్వర్యంలో ప్రారభించబడిన సుగంధ ద్రవ్యాల సంస్థ వరంగల్ వారి సౌజన్యంతో తెలంగాణకు అనువైన సుగంధ ద్రవ్యాల సాగు పైన మూడు రోజుల శిక్షణ శిబిరం ముగిసింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఉద్యాన శాఖ అధికారి సంగీత లక్ష్మి,సుగంధ ద్రవ్యాల సంస్థ అసిస్టెంట్ డైరెక్టర్ వి విజీష్ణ ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ ముగిసిన రైతులకు సర్టిఫికెట్లు అందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా శిక్షణ ముగిసిన రైతులకు చివరి రోజున రైతులకు పసుపు,మిరప, కూరగాయల విత్తనాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉద్యాన అధికారి సంగీత మాట్లాడుతూ రైతుల సాంప్రదాయ పంటలు కాకుండా ఉద్యాన పంటల వైపు మ్రొగ్గు చూపాలని, ఈ పంటలను పంట మార్పిడగా ఉపయోగించాలని,తక్కువ పెట్టు బడితో ఎక్కువగా లాభం వస్తుందని రైతులకు తెలిపారు.రాష్ట్రంలో సాగు విసుగంధ ద్రవ్యాల ప్రాముఖ్యత,ఇతర దేశాలలో ఉన్న డిమాండ్ గురించి వివరించడం జరిగింది.సుగంధ ద్రవ్యాలకు ఇతర దేశాలలో ఉన్న డిమాండ్ ను రైతులు ఉపోగించుకొని కొత్త రకం పంటలు సాగు చేయాలని అలాగే సుగంధ ద్రవ్య సంస్థ ఆధ్వర్యంలో అమలవుతున్న ఇతర స్కీమ్స్ గురించి ముఖ్య అతిథి విజిష్ణ రైతులకు సూచించారు.సుగంధ ద్రవ్యాల సంస్థ లో అమలు అవుతున్న సుగంధ శ్రీ పథకం ను ఉపయోగించు కోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా డా. సౌమ్య,డా. రాజు సస్య రక్షణ శాస్త్రవేత్త,డా. నాగరాజు, ఉద్యాన పరిశోధన స్థానం, మల్యాల డా.వేణుగోపాల్ ఉద్యాన శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట పాల్గొని సుగంధ ద్రవ్యాల సాగు పైన రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొసెషనల్స్ హర్ష రెడ్డి, సాయిచంద్, సుశృత్ మరియు రైతులు పాల్గొన్నారు. ఈలాంటి ఇతర కార్యక్రమాలు చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం కు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



భీమదేవరపల్లి, మార్చి 15(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య అందించారు. మండలంలోని బొల్లోనిపల్లి గ్రామానికి చెందిన నూనె రాజుకు రూ.50 వేలు, గోనెల ధనలక్ష్మి కి రూ.60 వేలు, ముల్కనూర్ గ్రామానికి చెందిన వంగ రాధిక కు రూ.24 వేలు, వీర్లగడ్డ తండాకు చెందిన గుగులోతు జముకు రూ.22,500 సీఎం సహాయనిధి నుంచి మంజూరయ్యాయి. దీనికి సంబంధించిన చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు శనివారం ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొల్లి సుమన్, పోల్సాని గోపాల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలి

## సిఎం, మంత్రివర్గ నిర్ణయాన్ని శాసన సభ, మండలి పున: సమీక్షించాలి

పాలకుర్తి మార్చి 15 మేజర్ న్యూస్ (సూర్య)తెలుగు విశ్వవిద్యాలయంకు తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరే పెట్టాలని, సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదికసోమనాథ కళా పీఠం అధ్యక్షుడు డా.రాపోలు సత్యనారాయణ సిఎం రేవంత్ రెడ్డికి, ప్రభుత్వానికి మరోసారి విజ్ఞప్తి చేసింది.శాసన సభలో బిల్లును ప్రవేశ పెట్టిన నేపథ్యంలో శాసన సభ్యులంతా ఈ విషయమై చొరవ తీసుకుని చర్చించి తగు నిర్ణయం తీసుకోవాలని కోరింది.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు అంశాన్ని ముందుగా శాసనసభలో ప్రస్తావించారు. పలువురితో చర్చించి ఏకాభిప్రాయంతో పేరు ఖరారు చేస్తామన్నారు.

కానీ ఏకపక్షంగా సురవరం ప్రతాపరెడ్డి గారి పేరును మంత్రివర్గంలో తీర్మానించారు. ఈ రోజు బిల్లు కూడా పెట్టారు. సోమనాథుని పేరు పెట్టాలని వచ్చిన అనేక విజ్ఞప్తులను మంత్రి వర్గం పట్టించుకున్నట్లు లేదు. తెలంగాణ మలిదశ ఉద్యమం నాటి నుంచీ తెలంగాణ వాదులు ఈ విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని బలంగా కోరుతున్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చటానికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి గారు మంత్రి వర్గ నిర్ణయాన్ని మళ్ళీ సమీక్షించి సానుకూల నిర్ణయం తీసుకోగలరని పీఠం విశ్వాసం వ్యక్తం చేసింది. సురవరం ప్రతాపరెడ్డి పేరును పాలమూరు విశ్వవిద్యాలయానికి, మీడియా అకాడమీ కి పెట్టవచ్చునని సూచించింది. సాహిత్యాభిమానులు, సబ్బండ వర్గాలు, సమస్త రాజకీయ పక్షాలు ప్రభుత్వానికి తెలియ చెప్పి తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టించాలని పీఠం పిలుపు నిచ్చింది

. ఈ విజ్ఞాపన వెంట సిఎం రేవంత్ రెడ్డి గారికి, మంత్రివర్గ సభ్యులకు, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రాజేందర్ రెడ్డి, ముఖ్య కార్యదర్శి కి, ఆయా శాఖల కార్యదర్శులకు పంపిన విజ్ఞప్తులతో పాటు, వివిధ సాహిత్యకారులు, చరిత్రకారులు, ప్రముఖులు రాసిన వ్యాసాల ప్రతులు, పీఠం హైదరాబాద్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రముఖులు చేసిన తీర్మానాలు, వచ్చిన వార్తల క్లిప్పింగులు జత చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు డా.మార్గం లక్ష్మీ నారాయణ,సోమనాథ కళా పీఠం గౌరవ సలహాదారు వీరమనేని వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి ఇమ్మడి దామోదర్, సహాయ కార్యదర్శులు జక్కుల రవీందర్, మామిండ్ల రమేశ్ రాజా, కోశాధికారి రాపాక విజయ్, కార్యవర్గ సభ్యులు గుమ్మడిరాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, డాక్టర్ రాపోలు వెంకటేశ్వర్లు, మేరుగు మధుసూదన్ తదితరులు ఉన్నారు.

## ఏఐ బోధనతో అభ్యసన సామర్థ్యాల పెంపు

### ఎంఈఓ సునీత రాణి



భీమదేవరపల్లి, మార్చి 15(మేజర్ న్యూస్ సూర్య):ర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)విద్యా బోధనతో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు దోహదపడతాయని ఎంఈఓ సునీతరాణి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏఐ పాఠాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని 3,4,5 తరగతుల్లో వెనుకబడిన విద్యార్థులకు పాఠాలు అర్థమయ్యేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఐ) సాయం తీసుకుంటుందన్నారు. మండలంలో ముల్కనూర్, కొత్తపల్లి గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేసి ఏఐ సాయంతో పాఠాలు బోధించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ టెక్నాలజీ తో విద్యార్థులు భాషా సామర్థ్యాలపై పట్టు సాధిస్తారని, కృత్రిమ మేధ బోధనను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం పోలవేని రవి ప్రకాష్, సిఆర్పి మాడుగుల హిమాసాగర్, హెచ్ఎం మార్కండేయ, ఉపాధ్యాయులు కొమురయ్య, రాజ్య ప్రభ, శ్రీదేవి, రాధిక విద్యార్థులు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి దేవస్థానానికి హుండీ డమరుకం అందజేత



పాలకుర్తి మార్చ్ 15 మేజర్ న్యూస్ (సూర్య)వల్మిడి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి గ్రామానికి చెందిన బొబ్బల రత్నయ్య పద్మ దంపతులు మరియు వారి కుమారులు పరశురాములు వెంకటేష్ లు దేవాలయానికి సుమారు 40 వేల విలువచేసే స్టీల్ హుండీ మరియు బుగ్గల రన్ రంగయ్య సత్తయ్య నరసయ్యలు20వేల రూపాయల విలువచేసే డమరుకం అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణ అధికారి మోహన్ బాబు, దేవస్థాన సిబ్బంది ఓం ప్రకాష్, ఆలయ అర్చకులు సుందరాచార్యులు, నవీన్ కుమార్ గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు కంప్యూటర్ల వితరణ




భీమదేవరపల్లి, మార్చి 15(మేజర్ న్యూస్ సూర్య):గ్రామాల్లో డిజిటల్ ఎడ్యుకేషన్ ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో స్వశోధన్ ట్రస్ట్ వారు కొత్తకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు 10 కంప్యూటర్లు, 3 ఎల్ఈడి టీవీ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సునీత రాణి, ట్రస్ట్ బాధ్యులు జీవన్ రెడ్డి, భార్గవ్ పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ సునీత రాణి మాట్లాడుతూ..సాంకేతిక విద్యనభ్యసించేందుకు విద్యార్థుల ప్రయోజనం కోసం కంప్యూటర్లను అందజేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వరూప, సూపర్వైజర్ అనిత, నక్క సరిత, ఉప్పుల కుమారస్వామి, గాండ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### తహసీల్దార్ రవికుమార్



మల్హార్, మార్చి15 మేజర్ న్యూస్ సూర్య : భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె రవి కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ జయశంకర్ భూపాలపల్లి ఆదేశాల మేరకు మల్హార్ రావు మండల కేంద్రంలో గల తహశీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారము గ్రీవెన్స్ డే (ప్రజావాణి) నిర్వహించబడునని ఇట్టి ప్రజావాణి కి అన్ని శాఖల మండల స్థాయి అధికారులు హాజరు అవుతారని తెలియజేశారు.కావున సమస్యలపై అర్జీని ప్రజావాణి యందు సమర్పించుకోవాలని తెలిపారు.